

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

## ఎగుమతి కేంద్రాలుగా
# 31 జిల్లాలు

- సమ్మిళిత ఎగుమతి వృద్ధిలో తెలంగాణ
- 31 జిల్లాలను ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వం
- వ్యవసాయ, హస్తకళల ఉత్పత్తులకు ఊతం కల్పించే దిశగా అడుగులు
- అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించేందుకు మార్గం
- హనుమకొండ, భువనగిరి మాత్రం దూరం




హైదరాబాద్

ప్రపంచస్థాయి కెపాసిటీ కలిగిన ఉత్పత్తులు, సేవలను గుర్తించి స్థానిక ఉత్పత్తిదారులను ఇంటర్నేషనల్ మార్కెట్లతో కనెక్టివిటీ చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాను ఒక మంచి ఎక్స్‌పోర్ట్ సెంటర్‌గా మార్చే సమ్మిళిత ఎగుమతి వృద్ధి కార్యక్రమం కింద, రాష్ట్రంలోని 31 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం సెలెక్ట్ చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వానికి - మిగతా3లో



## యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

- బీజేపీపై రాహుల్‌గాంధీ ఫైర్
- బిహార్‌లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన
- పోలీసుల చర్యల్లో పలువురు విద్యార్థులు గాయపడ్డారని రాహుల్‌గాంధీ వ్యాఖ్య
- యువత గొంతును అణచివేసే ప్రభుత్వాలు ప్రజలకు సమాధానం చెప్పక తప్పదని హెచ్చరిక

## మంత్రివర్గం నుంచి
# కొండా బర్తరఫ్

- తక్షణం కొండా సురేఖను బర్తరఫ్ చేయాలంటూ లేఖ పంపిన సీఎం
- రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో బర్తరఫ్ నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి సిఫార్సును ఆమోదించిన గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా
- రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి నియమాకం
- తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద



హైదరాబాద్

రాష్ట్ర కాంగ్రెస్‌లో కొద్దిరోజులుగా నలుగుతున్న కొండా సురేఖ ఎపిసోడ్‌కు తెరపడింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లాకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని లేఖను పంపడంతో ఆయన ఆమోదం తెలిపారు. దీంతో మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగించినట్లైంది. అంతకు ముందు కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ఏఐసీసీ క్లియరెన్స్ ఇచ్చింది. దీంతో తక్షణమే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌కు పంపిన లేఖలో స్పష్టం చేశారు. కొండా సురేఖను మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరినా అందుకు ఆమె నిరాకరించింది. దీంతో బర్తరఫ్ చేయాలని - మిగతా3లో

### రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి నన్ను బర్తరఫ్ చేయించారు

రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదని వివరణ

అధిష్ఠానానికి ఇచ్చిన లేఖను మీడియాకు ఇచ్చిన సురేఖ



## క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

- ఘర్షణలకు చర్చలు, దౌత్యమే మార్గం'
- భారత ఆర్థిక వృద్ధి వల్ల ప్రపంచానికి కొత్త అవకాశాలు
- ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ఘర్షణలకు త్వరగా ముగింపు పలకాలన్న ప్రధాని మోదీ.. బెల్జియం మధ్య కీలక ఒప్పందాలు



# అభివృద్ధిని అడ్డుకుంటున్నారు



- గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు
- మురుగు సమస్య లేకుండా చేస్తాం
- పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం - చేసి చూపిస్తాం
- హైదరాబాద్‌లో రెండో భారీ స్టీల్ ఫ్లై ఓవర్ ప్రారంభం
- చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామన్న సీఎం

హైదరాబాద్

గత సర్కార్ చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి సకాలంలో నిధులు ఇవ్వలేదన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వేగంగా వంతెన నిర్మాణం పూర్తి చేసిందని తెలిపారు. చంచల్‌గూడ-సంతోష్‌నగర్ రెండో స్టీల్ ఫ్లైఓవర్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడారు. ఈ ప్రాంతమంతా ఓల్డ్ సిటీ కాదని ఇది ఒరిజినల్ సిటీ అని కొనియాడారు. ఒకప్పుడు హైదరాబాద్ నగర ప్రజలు ఈసీ, మూసీ నది నీళ్లు తాగేవారని, హైదరాబాద్‌కు విదేశీయులు ఎవరు వచ్చినా చార్మినార్ వద్ద షాపింగ్‌కు వస్తారని గుర్తు చేశారు. పాతబస్తీలోని ప్రతి గల్లీ, అణువణువు తనకు తెలుసునని స్పష్టం చేశారు. ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ - మిగతా3లో




## అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

- మన వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తేనే!
- పోటీ దేశాల కంటే భారత్‌కు మెరుగైన టారిఫ్ రేట్లు ఇవ్వాలని అమెరికాకు స్పష్టం
- అనుకూల నిబంధనలు ఖరారైన వెంటనే బీటీఏ తుది వివరాలు ప్రకటిస్తామని పీయూశ్ గోయల్ వెల్లడి

## రైతుల కోసం
# పాదయాత్ర చేస్తా

- రైతు డిక్లరేషన్ హామీలేమయ్యాయి?
- కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలి
- ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశాం
- మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారు.
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నల్లగొండ:

గతంలో నీళ్ల కోసం కోదాడ నుంచి హాలియా వరకూ కేసీఆర్ పాదయాత్ర చేశారని, ఇప్పుడు వినాయక చవిత లోపల నీటి షెడ్యూల్‌ను విడుదల చేయకపోతే అదే కోదాద నుంచి హాలియా వరకూ తాను పాద్రయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. కేసీఆర్ పాలనలో రైతులు ఎలా ఉన్నారో.. ఇప్పుడు ఎలా ఉన్నారో ఒక్కసారి ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఇప్పటివరకూ వెయ్యి రోజుల పడకల పాము పాలన చూశామని విమర్శించారు కేటీఆర్ గురువారం, నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడలో రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ - మిగతా3లో

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్‌ఐఆర్ పెట్టినా భయపడేది లేదు



- హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణపై వివాదం
- దళితుల కోసం గొంతెత్తిన రాహుల్‌ను భయపట్టేందుకే ఎఫ్ఐఆర్ నమోదు చేశారన్న మల్లికార్జున ఖర్గే
- ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామంటూ కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలు
- హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేం
- “రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు
- విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు.

# క్లీన్ ఎనర్జీ, కీలక ఖనిజాలపై దృష్టి

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్న వేళ భారత్, బెల్జియం ద్వైపాక్షిక సంబంధాలను మరింత వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించాయి. ప్రధాని నరేంద్ర మోదీ, బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ మధ్య గురువారం విస్తృత చర్చలు జరిగాయి. అందులో వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాలు, క్లీన్ ఎనర్జీ, అధునాతన సాంకేతికత వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత విస్తరించేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ప్రపంచ పరిస్థితులు, భారత్ ఆర్థిక ప్రగతి, శాంతి-భద్రత వంటి అంశాలపై మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచం తీవ్ర మార్పులు, అనిశ్చితితో కూడిన పరిస్థితులను ఎదుర్కొంటోందని అన్నారు.

ఆహారం, ఇంధనం, సరఫరా వ్యవస్థల నుంచి దాదాపు ప్రతి రంగంపైనా అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడుతోందని మోదీ పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ తన వేగాన్ని కొనసాగిస్తోందని చెప్పారు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ వృద్ధి కొనసాగడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి ఇప్పుడు ప్రపంచానికి విశ్వాసాన్ని కలిగించడంతో పాటు కొత్త అవకాశాలకు దారితీస్తోందని మోదీ అన్నారు.

ఇక ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, ఉద్రిక్తతలపైనా ఇరువురు నేతలు చర్చించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియా ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై భారత్ వైఖరిని మోదీ మరోసారి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వివాదాలకు చర్చలు, దౌత్యం, న్యాయపాలన ఆధారంగా పరిష్కారం కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు.



ఉక్రెయిన్ లేదా పశ్చియాసియా అయినా ఘర్షణలు త్వరగా ముగిసి శాంతి నెలకొనేందుకు చేపట్టే ప్రయత్నాలకు భారత్?, బెల్జియం మద్దతు ఇస్తాయని తెలిపారు. ఉగ్రవాదంపై కూడా ఇరుదేశాలు ఒకే వైఖరిని కలిగి ఉన్నాయని మోదీ చెప్పర్రు. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నిర్మూలించేందుకు కలిసి పనిచేయడం రెండు దేశాల ఉమ్మడి బాధ్యతగా పేర్కొన్నారు. భారత్?, బెల్జియం మధఅయ భవిష్యత్ సహకారంలో క్లీన్ ఎనర్జీ, సురక్షితమైన సరఫరా వ్యవస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఇది సుస్థిర ఇంధన రంగంలో ద్వైపాక్షిక భాగస్వామ్యానికి మరింత ఊతమిస్తుందని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కీలక ఖనిజాలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంపైనా ఇరుదేశాలు దృష్టి సారించాయి. ఖనిజాల ప్రాసెసింగ్, రీసైక్లింగ్‌లో సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాని తెలిపారు. సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

**సెమీకండక్టర్లలో పరస్పర ప్రయోజనం**

అధునాతన సాంకేతిక రంగంలోనూ భారత్, బెల్జియం మధ్య సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. ముఖ్యంగా సెమీకండక్టర్ రంగంలో బెల్జియం సాంకేతిక నైపుణ్యం, భారత్ వద్ద ఉన్న విస్తృత స్థాయి ఉత్పత్తి సామర్థ్యం ఒకదానికొకటి అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలోనూ భాగస్వామ్యాన్ని పెంచుకునేందుకు ఇరుదేశాలు ఆసక్తి చూపాయి. ఆధునిక రక్షణ సాంకేతికత పరికరాల తయారీ, పరిశ్రమల మధ్య భాగస్వామ్యానికి అవకాశాలను అన్వేషించున్నాయి.

**'ఈయూ-భారత్ వాణిజ్య బంధానికి ఊతం'**

భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రెండు దేశాల సంబంధాలకు కొత్త అవకాశాలను తెరుస్తుందని బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ అన్నారు. భారత్, యూరప్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కావడానికి ఈ ఒప్పందం కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత్, యూరోపియన్ యూనియన్ ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య శక్తుల్లో రెండుగా ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. రెండు పక్షాల మధ్య పెరుగుతున్న సహకారం ప్రపంచ స్థిరత్వం, ఆర్థిక వృద్ధి, ఉమ్మడి అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

**రెండు దశాబ్దాల తర్వాత భారత్‌లో పర్యటన**

బార్ట్ డి వెవర్ మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా భారత్‌కు వచ్చారు. 2025 ఫిబ్రవరిలో బెల్జియం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. అంతేకాదు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత బెల్జియం ప్రధానమంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఆయన వెంట బెల్జియం రక్షణ, విదేశీ వాణిజ్య మంత్రి థియో ఫ్రాంకెన్‌తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, వ్యాపార ప్రముఖులతో కూడిన ప్రతినిధి బృందం వచ్చింది. బెల్జియం రక్షణ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# యువత గొంతు నొక్కితే ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే

బిహార్?లో పరీక్షా వ్యవస్థలో అవకతవకలు, ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మద్దతు తెలిపారు. ఆందోళనకారులపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా తప్పుబట్టారు. యువత గొంతును అణచివేసే ఏ ప్రభుత్వమైనా చివరికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీజేపీని ఉద్దేశించి హెచ్చరించారు. పరీక్షల్లో అక్రమాలు, నియామక ప్రక్రియలో పారదర్శకత కోరుతూ పోలీసుల చర్యలను ఎదుర్కొన్న బిహార్ విద్యార్థులు, యువతను రాహుల్‌గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా తన స్పందనను వెల్లడించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం పారదర్శకమైన పరీక్షా విధానం కోసం మాత్రమే ఆందోళన చేశారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే వారిపై లాఠీచార్జ్?తో పాటు ఏకే-47, పిస్టళ్లతో కాల్పులు జరిగాయని ఆరోపించారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని కలలు కన్న ఓ యువకుడి కాలికి ఏకే-47 బుల్లెట్ తగిలిందని పేర్కొన్నారు. ఆ బుల్లెట్ అతడి కాలినే కాకుండా జీవితాంతం కన్న సైనికుడిగా మారాలన్న కలను కూడా ఛిద్రం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**'ఇంతటి బలప్రయోగం ఎందుకు?'**

విద్యార్థుల కోరింది న్యాయమైన అవకాశాలు, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థ, తమ హక్కులేనని రాహుల్ గాంధీ అన్నారు.



ఇలాంటి డిమాండ్లతో నిరసన చేస్తున్న యువతపై లాఠీలు, తుపాకీ కాల్పులు జరపాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం కొందరు కింది స్థాయి అధికారులపై నిందలు వేసి ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఇంతటి తీవ్ర బలప్రయోగం ఉన్నతస్థాయి ఆదేశాల ఫలితమైనా, లేదా పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందనడానికి నిదర్శనమైనా కావచ్చని వ్యాఖ్యానించారు. బిహార్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా ఆందోళన చేస్తున్న యువతకు తాను అండగా ఉంటానని తెలిపారు. వారికి అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. యువత గొంతును అణచివేసే ఏ పాలన అయినా చివరకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని, ఆ రోజు ఎంతో దూరంలో లేదంటూ బీజేపీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**పట్నాలో ఉద్రిక్త పరిస్థితులు**

బిహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమయ్యాయి. ఉపాధ్యాయ ఉద్యోగ నియామక పరీక్షను ఒకే దశలో నిర్వహించాలని, నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగార్థులు నిరసనలకు దిగారు. గత నెలలో ఆందోళనకారులు ముఖ్యమంత్రి నివాసం వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో పట్నాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు, నిరసనకారుల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. బిహార్ విద్యార్థుల ఉద్యమానికి వివిధ ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. ఆర్?జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్ తేజస్వీ యాదవ్ కూడా విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా నిలిచారు. తాజాగా రాహుల్‌గాంధీ వారిని స్వయంగా కలిసి సంఘీభావం ప్రకటించడంతో ఈ అంశం మరోసారి రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిని కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

# అమెరికాతో ట్రేడ్ డీల్‌పై భారత్ కీలక షరతు

అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కేంద్రమంత్రి పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర దేశాల ఉత్పత్తుల కంటే భారత్ వస్తువులకు తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదిస్తే అమెరికాతో వెంటనే ఒప్పందం కుదుర్చుకుంటామని అన్నారు. బీటీఏ తుది వివరాలను అప్పుడే ప్రకటిస్తామని తెలిపారు. గురువారం దిల్లీలో నిర్వహించిన 'లీవరేజింగ్ ఎఫ్‌టీఏస్ అవుట్‌రీచ్' జాతీయ వర్క్‌షాప్‌లో పీయూశ్ గోయల్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇప్పటికే భారత్ కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యాపారులకు గణనీయమైన ఎగుమతి అవకాశాలను తెరుస్తున్నాయని పీయూశ్ గోయల్ తెలిపారు. రానున్న నెలలు, సంవత్సరాల్లో మరిన్ని దేశాలతో వాణిజ్య ఒప్పందాలను పూర్తి చేసుకునే దిశగా భారత్ ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో కెనడా, మెక్సికో, చిలీ, బ్రెజిల్ నేతృత్వంలోని మెర్కోసూర్ కూటమి, సదరన్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ (ఎస్?ఏసీయూ), గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ), ఇజ్రాయెల్ తదితర దేశాలు, కూటములతో వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. తొమ్మిది దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల ప్రపంచ వాణిజ్యంలో దాదాపు మూడింట రెండొంతుల మార్కెట్‌లోకి భారత్ వస్తువులకు నేరుగా ప్రవేశం లభిస్తోందని వెల్లడించారు.

**కీలక అంశాలపై చర్చలు**

భారత్, అమెరికా కొంతకాలంగా పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి. ఇటీవల అమెరికా వాణిజ్య ప్రతినిధి అంబాసిడర్ జేమీసన్ గ్రీర్ జూన్ 22 నుంచి 24 వరకు దిల్లీ పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా పీయూశ్ గోయల్‌తో కలిసి బీటీఏకు సంబంధించిన కీలక అంశాలను సమీక్షించారు. ఇరు దేశాల మధ్య మార్కెట్ యాక్సెస్, డిజిటల్ వాణిజ్యం, సరఫరా వ్యవస్థ స్థిరత్వం, నాన్-టారిఫ్ అడ్డంకుల తగ్గింపు, వ్యూహాత్మక రంగాల్లో సహకారం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.




చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు ఇరు దేశాల ప్రతినిధులు పేర్కొన్నారు. వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా సమతుల్యమైన, వాణిజ్యపరంగా అర్థవంతమైన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్న నిబద్ధతను ఇరు దేశాలు పునరుద్ఘాటించాయి.

**ఫిబ్రవరిలోనే ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్**

భారత్, అమెరికా ఈ ఏడాది ఫిబ్రవరిలో పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన ఇంటరిమ్ అగ్రిమెంట్ కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించాయి. అదే సమయంలో విస్తృత స్థాయిలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. జూన్‌లో అమెరికా వాణిజ్య ప్రతినిధి నేతృత్వంలోని బృందం భారత్‌కు రావడంతో చర్చలు మరింత ముందుకు సాగాయి. అయితే తుది ఒప్పందం విషయంలో భారత్ తన పోటీ దేశాలతో పోలిస్తే మెరుగైన సుంక ప్రయోజనాలపై పట్టుబడుతున్నట్లు గోయల్ తాజా వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

**భారీగా పెరిగిన ద్వైపాక్షిక వాణిజ్యం**

అమెరికా భారత్‌కు అత్యంత కీలకమైన వాణిజ్య భాగస్వాముల్లో ఒకటి. 2025లో ఇరు దేశాల మధ్య వస్తు వాణిజ్యం మొత్తం 149.42 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో భారత్ నుంచి అమెరికాకు జరిగిన వస్తు ఎగుమతుల విలువ 103.82 బిలియన్ డాలర్లు కాగా, అమెరికా నుంచి భారత్‌కు జరిగిన ఎగుమతులు సుమారు 45.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. సేవల రంగంలోనూ ఇరు దేశాల మధ్య భారీ స్థాయిలో వాణిజ్యం జరిగింది. 2025లో ద్వైపాక్షిక సేవల వాణిజ్యం 92.23 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో భారత్ అమెరికాకు 48.67 బిలియన్ డాలర్ల విలువైన సేవలను ఎగుమతి చేయగా, అమెరికా నుంచి భారత్ సుమారు 43.56 బిలియన్ డాలర్ల సేవలను దిగుమతి చేసుకుంది.

## రాహుల్‌పై ఎన్ని ఎఫ్‌ఐఆర్ పెట్టినా భయపడేది లేదు

ఉత్తరాఖండ్ హల్ద్వానీ ర్యాలీ ప్రాంగణంలో జరిగిన శుద్ధీకరణపై వివాదం కొనసాగుతున్న వేళ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదవ్వడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్?ను భయపెట్టడం, మానసికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని ఆరోపించారు. ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పెట్టినా కాంగ్రెస్ భయపడబోదని స్పష్టం చేశారు. ఈ మేరకు దిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు.

హల్ద్వానీ ఘటనను కేవలం శుద్ధీకరణగా చూడలేమని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇది అంటరానితనానికి సంబంధించిన ఘటనగా అభివర్ణించారు. దళితులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై రాహుల్ నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతున్నారని ఆయన చెప్పారు. అలాంటి నాయకుడిపై కేసులు పెట్టి ఆయన గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్?ను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదని స్పష్టం చేశారు.

"రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్ష నేత. పార్లమెంట్‌లోనే కాకుండా బయట కూడా ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు. విద్యార్థులు, మహిళలు, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, దళితుల సమస్యలపై ప్రశ్నిస్తున్నారు. దళితుల కోసం పోరాడుతున్న నాయకుడిని ఎఫ్ఐఆర్?లతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ భయపడదు. వాళ్లు ఎన్ని ఎఫ్?ఐఆర్?లు పెట్టాలనుకుంటే అన్ని పెట్టుకోవచ్చు. మేం వాటిని ఎదుర్కొంటాం. దళితుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న రాహుల్? గాంధీని ఇలా లక్ష్యంగా చేసుకోవడం ద్వారా రాజకీయ కక్ష సాధించాలనుకుంటే అది సాధ్యం కాదు."

**హల్ద్వానీ ర్యాలీతో మొదలైన వివాదం**

ఆగస్టు 8వ తేదీన జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీ ఆ వివాదానికి కారణమైంది. హల్ద్వానీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. ఆ సభలో మల్లికార్జున ఖర్గే పాల్గొన్నారు. అనంతరం కొందరు వ్యక్తులు అదే ప్రాంగణంలో శుద్ధీకరణ యజ్ఞం నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ నేతలు దానిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ ఘటన దళిత నాయకుడైన తనను అవమానించడమేనని ఖర్గే రాజ్యసభలో ప్రస్తావించారు. "నేను దళిత సమాజానికి చెందిన వ్యక్తిని. నా గురించి ఒక నాయకుడు మాట్లాడిన తర్వాత ఇలాంటి ఘటన జరగడం సరైనది కాదు. ఇది నా ఒక్కరి సమస్య కాదు. దేశంలో దళితులందరి సమస్య" అని ఇటీవల ఖర్గే పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కూడా ఆ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణ పేరుతో జరిగిన కార్యక్రమాన్ని అంటరానితనానికి మరో రూపంగా అభివర్ణించారు. ఆ కార్యక్రమానికి బాధ్యులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై హల్ద్వానీకి చెందిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అమిత్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఎస్సీ వర్గం మనోభావాలను దెబ్బతీశాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆగస్టు 30న రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టంలోని సెక్షన్ 3(1)(తీ), 3(1)(బ)తో పాటు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 196 కింద కేసు నమోదు చేశారు.

**నడ్డాకు ఖర్గే లేఖ**

హల్ద్వానీ ఘటనపై రాజ్యసభలో ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా ఖర్గే ప్రస్తావించారు. ఈ అంశంపై ఆగస్టు 13న రాజ్యసభలో తాను మాట్లాడినప్పుడు కేంద్ర ప్రభుత్వం స్పందించిందని గుర్తుచేశారు. ఘటనపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అప్పట్లో రాజ్యసభలో హామీ ఇచ్చారని తెలిపారు. ఈ హామీ అమలుపై రాజ్యసభలోని ప్రభుత్వ పక్ష నేత జేపీ నడ్డాకు ఖర్గే లేఖ రాశారు. 24 రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని లేఖలో పేర్కొన్నారు. రాజ్యసభలో జరిగిన పరిణామాలన్నింటినీ లేఖలో వివరించానని, నడ్డా నుంచి సమాధానం కోసం ఎదురుచూస్తున్నానని చెప్పారు. అప్పట్లో రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేశారని ఖర్గే గుర్తుచేశారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెప్పిన నేపథ్యంలో, ఇప్పుడు రాహుల్ గాంధీపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదును నిరసిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. కేసును ఉపసంహరించుకోవాలని, శుద్ధీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేతలు కూడా ఆ అంశంపై చట్టపరంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతామని ప్రకటించారు.

## ఆ వ్యాలీలో 9% ప్రాంతం డేంజర్ జోన్‌లో

## 58శాతం జనాభా రిస్క్‌లో

### కొండచరియల ప్రమాద అవకాశాలపై కీలక రీసెర్చ్!

ఆకస్మిక వరదలు కారణంగా నేపాల్‌లో జరిగిన ఘోర విషాదం తర్వాత హిమాలయ రాష్ట్రాల భద్రత గురించి ఒకింత ఆందోళన నెలకొంది. హిమాలయ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం అత్యంత ప్రమాదకరమైన భౌగోళిక విపత్తులలో ఒకటిగా మారిపోయింది. గత కొన్ని దశాబ్దాలుగా ఆ ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడడం వల్ల అపారమైన ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లోని చైనా సరిహద్దు జిల్లా అయిన పిథోర్‌గఢ్‌లో ఉన్న దర్మా లోయలో కొండచరియల విరిగేపడే ముప్పు, ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు, సంబంధిత నష్టాలపై డెహ్రాడూన్‌లోని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేశారు. ఈ అధ్యయనం ప్రకారం దర్మా లోయలోని దాదాపు 9శాతం ప్రాంతం అత్యంత ప్రమాదకరమైన, సున్నితమైన జోన్‌లో ఉంది. ఆ ప్రాంతంలోని మొత్తం జనాభాలో దాదాపు 58శాతం మంది ప్రజలు రిస్క్ జోన్‌లో నివసిస్తున్నారు. ఈ అధ్యయనం పర్వత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో విపత్తు ప్రమాద హెచ్చరికను సూచిస్తోంది. దర్మా లోయలో 22 శాతం ప్రాంతం మధ్యస్థ డేంజర్ జోన్‌లో, 26 శాతం లో-రిస్క్ జోన్‌లో ఉన్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. అలాగే మరో 43 శాతం వెరీ లో-రిస్క్ జోన్‌లో ఉన్నట్లు రీసెర్చ్‌లో వెల్లడైంది. కాగా, సరిహద్దు జిల్లా అయిన పిథోర్‌గఢ్‌లోని దర్మా లోయలో కొండచరియల విరిగిపడే ప్రమాదం కేవలం సహజ వాలులకే పరిమితం కాదు. రోడ్లు, నివాస ప్రాంతాలు, ఆనకట్టలు, వేలాది మంది ప్రజలు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. అందుకే వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్తలు దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే అవకాశాలను ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. మెషిన్ లెర్నింగ్, రిమోట్ సెన్సింగ్, వర్షపాతం, భూకంప తీవ్రతపై డేటాను ఉపయోగించి ఈ ముప్పును అంచనా వేశారు. వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ రీసెర్చ్ ప్రకారం, దర్మా లోయలో తవాఘాట్, జంకు, ఖేత్, సోబ్లా, దార్, బాలింగ్, చంకమ్, ఉర్తింగ్, మండప్, నాగ్లింగ్, ఫిలామ్, దుగ్తు, బాన్, గోయి, మార్చా, టిడాంగ్, సిపు సహా పలు గ్రామాలున్నాయి. ఇవి సముద్ర మట్టానికి సుమారు 1,150 మీటర్ల నుంచి 3,410 మీటర్ల ఎత్తులో ఉన్నాయి. ఈ ప్రాంతంలో సగటు వార్షిక వర్షపాతం 2,000- 2,500 మిల్లీమీటర్లు. మొత్తం వర్షపాతంలో సుమారు 82 శాతం రుతుపవనాల కాలంలో (జూన్- సెప్టెంబర్ వరకు) కురుస్తుంది. ఉపగ్రహ చిత్రాలు, గూగుల్ ఎర్త్ చిత్రాలు, క్షేత్రస్థాయి సర్వేల ఆధారంగా 2001-2023 మధ్య ఈ దర్మా లోయలో 295 కొండచరియల విరిగిపడే సంఘటనలు సంభవించినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ సైంటిస్టులు చేసిన ఈ అధ్యయనం కేవలం కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించడానికే పరిమితం కాలేదు. వర్షపాతం, భూకంపాలపై డేటాను కూడా సేకరించారు. అందుకోసం గత 40 సంవత్సరాల వర్షపాత రికార్డులను పరిశీలించారు. దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు బలహీనమైన భూగర్భ నిర్మాణం, నిటారు వాలులు, భారీ వర్షపాతం, భూకంపం వల్ల కూడా సంభవించవచ్చని సైంటిస్టులు గుర్తించారు. అలాగే రోడ్లు, భవనాలు, నీటి మౌలిక సదుపాయాలు, వ్యవసాయ భూమి, వృక్ష సంపద, ఆనకట్టలను ప్రమాదంలో ఉన్న ఆస్తులుగా గుర్తించారు. కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్న అధిక ప్రమాద ప్రాంతాలు ప్రధానంగా ధర్మా లోయ దక్షిణ భాగంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు వెల్లడించారు. దర్మా లోయలో రహదారి, జల విద్యుత్, పర్యాటక, నివాస ప్రాజెక్టులను రిస్క్ మ్యాప్‌లను సంప్రదించిన తర్వాత మాత్రమే ఆమోదించాలని సిఫార్సు చేశారు. ఈ అధ్యయనంలో వివిధ మెషిన్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి దర్మా లోయలో కొండచరియలు విరిగిపడే ముప్పులకు గల అవకాశాలు, రిస్క్‌ను విశ్లేషించడం జరిగిందని వాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీకి చెందిన శాస్త్రవేత్త షవేజ్ వివరించారు.

# ఎగుమతి కేంద్రాలుగా 31 జిల్లాలు

-మొదటిపేజీ తరువాయి

దానికి సంబంధించిన సమాచారాన్ని పంపించింది. గతంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి స్కీమ్? ఉండగా దానిని విస్తరించి ఎగుమతి కేంద్రాల జిల్లాలు (డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్) అనే మంటి ప్రోగ్రామ్?ను చేపట్టింది. గత జూన్‌లో ప్రారంభించిన ఈ స్కీమ్? కింద అమలు కోసం జిల్లాలు-అనువైన ఉత్పత్తుల జాబితాను కేంద్రం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు జిల్లాల ప్రత్యేకతలను పంపింది. హనుమకొండ, యాదాద్రి భువనగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాలు ఈ పథకం కింద ఎంపిక అయ్యాయి.

ఏం చేస్తారంటే : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంస్థలు, పరిశ్రమలను ఒకే ప్లాట్?ఫామ్?పైకి తెచ్చి ఇంటర్నేషనల్ మార్కెట్లతో అనుసంధానించడం ద్వారా ఉపాధి కల్పనకు మరింత ఉపయోగకరంగా ఊతమిచ్చేందుకు ఇది తోడ్పాటును అందించనుంది. ప్రతి జిల్లా నుంచి ప్రత్యేకమైన ఉత్పత్తులను ఎంపిక చేసి, వాటికి బ్రాండ్ గుర్తింపు కల్పించి, ఎక్స్?పోర్ట్? చేసేందుకు ప్రోత్సహిస్తారు. దీని కింద రాష్ట్రస్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఏర్పాటు చేస్తారు. జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ప్రారంభించి ప్రక్రియను చేపడతారు.

**జిల్లాలు ఎగుమతులకు అనువైన ఉత్పత్తులు**

ఆదిలాబాద్ : డోక్రా కళోత్పత్తులు, ఫర్నిచర్, సోయాబీన్, పత్తి
కుమురంభీం ఆసిఫాబాద్ : పత్తి, చిరుధాన్యాలు
నిర్మల్ : పసుపు, నిర్మల్ బొమ్మలు, చిత్రాలు
మంచిర్యాల : మామిడి, పత్తి
జగిత్యాల: మామిడి, పసుపు, బియ్యం, బంగారు ఆభరణాలు
కరీంనగర్ : బియ్యం, కరీంనగర్ వెండి ఫిలిగ్రీ, గ్రానైట్
పెద్దపల్లి : కలప ఫర్నిచర్, బయో ఫ్యూయల్
రాజన్న సిరిసిల్ల : చేనేత, పవర్‌లూమ్ వస్త్రాలు
జయశంకర్ భూపాలపల్లి : మిరప, చెక్క కళాకృతులు
నిజామాబాద్ : పసుపు, బియ్యం, విత్తనాలు, చక్కెర
కామారెడ్డి : ఆయిల్‌పామ్, కోడి మాంసం, కోడిగుడ్లు
వరంగల్ : చేనేత తివాచీలు, మామిడి, బియ్యం, మొక్కజొన్న, రెడీమేడ్ వస్త్రాలు
జనగామ : బియ్యం, ఇత్తడి కళాఖండాలు, పెంబర్తి లోహకళ
మహబూబాబాద్ : మామిడి, మిరప, పసుపు
ములుగు : మిర్చి పంట
ఖమ్మం : మామిడి, మిరప, గ్రానైట్, బొగ్గు
భద్రాద్రి కొత్తగూడెం : స్పాంజ్ ఐరన్, అటవీ ఉత్పత్తులు, మిర్చి
నల్గొండ : బియ్యం, పత్తి
సూర్యాపేట : పండ్లు, సిమెంట్
మహబూబ్‌నగర్ : మామిడి, జొన్న, జనరల్ ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, ఖనిజాలు
నాగర్‌కర్నూల్ : మామిడి, వేరుశెనగ, రెడీమేడ్ వస్త్రాలు
నారాయణపేట : చేనేత చీరలు, వస్త్రాలు
జోగులాంబ గద్వాల : చేనేత చీరలు
వనపర్తి : మామిడి, వేరుసెనగ
హైదరాబాద్ : రత్నాలు, ఆభరణాలు, ముత్యాలు
మేడ్చల్-మల్కాజిగిరి : బయోటెక్ ఉత్పత్తులు
రంగారెడ్డి : మామిడి, బిస్కెట్లు, ఆహారశుద్ధి ఉత్పత్తులు
వికారాబాద్ : కందులు, జరీ చీరలు, ఎంబ్రాయిడరీ వస్త్రాలు
మెదక్ : దుబ్బాక వస్త్రాలు, టెక్స్‌టైల్స్, కోళ్ల దాణా
సంగారెడ్డి : మామిడి, జనరల్ ఇంజినీరింగ్ ఉత్పత్తులు, విత్తనాలు
సిద్దిపేట : పత్తి, జిన్నింగ్

# మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి లేఖ రాయడం, దానికి గవర్నర్ ఆమోదంతో పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాలకు తెరపడినట్లైంది.

**పీసీసీ సీరియస్**

పరకాల టికెట్ ఆశిస్తున్న కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించేందుకు కారణమయ్యాయనే హస్తం నేతలు అంటున్నారు. పరకాల సిట్టింగ్ మీూ రేవూరి ప్రకాశ్ రెడ్డికే మళ్లీ టికెట్ ఇస్తానన్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనను సుస్మిత గత నెల 19న కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో బహిరంగంగా సవాల్ చేశారు. రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలపై అవినీతి ఆరోపణలు చేశారు. ఆ అంశంపై పలువురు కాంగ్రెస్ నేతలు పీసీసీకి ఫిర్యాదు చేశారు. పీసీసీ సూచన మేరకు మల్లు రవి నేతృత్వంలోని క్రమశిక్షణా కమిటీ ఆ విషయంపై దృష్టిసారించింది.

**వాదనలు, వివరణలు**

సుస్మిత వ్యాఖ్యలపై పూరిస్థాయిలో విచారణ చేయాలని మల్లు రవిని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆదేశించగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. సుస్మిత వ్యాఖ్యలపై వివరణ తీసుకున్నారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని పేర్కొన్న కొండా సురేఖ.. ఆ వ్యాఖ్యలకు తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఆ వ్యాఖ్యలకి తాను బాధ్యురాలిని కాదని క్రమశిక్షణా కమిటీ ముందు వివరణఇచ్చారు. తనపై అవినీతి ఆరోపణలు లేవి సురేఖ వివరణ ఇచ్చినా.. క్రమశిక్షణా కమిటీ సంతృప్తి చెందలేదు. సుస్మిత వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగిందని తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించాలని ఏకగ్రీవంగా తీర్మానించి నివేదికను ఢిల్లీకి పంపింది.

**హస్తినకు చెందిన పంచాయితీ**

తరువాత దిల్లీ వేదికగా హైడ్రామా సాగింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ హస్తినలో పార్టీ హైకమాండ్‌తో సమావేశమయ్యారు. పార్టీలో క్రమశిక్షణే ముఖ్యమని కఠిన చర్యలు తీసుకోకపోతే పార్టీలో తిరుగుబాట్లు పెరుగుతాయని అధిష్ఠానం పెద్దలకు నివేదించారు. దిల్లీ వెళ్లిన కొండా సురేఖ కూడా ఖర్గేను కలిసి తన వాదన వినిపించారు. తాను బీసీ సామాజికవర్గానికి చెందిన వారమని తమ కుటుంబానికి పెద్ద ఓటుబ్యాంక్ ఉందని చెప్పుకొచ్చారు. అయినా శాంతించని హైకమాండ్ రాజీనామా చేయాలని స్పష్టంచేసింది. సురేఖ అందుకు అంగీకరిచకపోవటంతో సీఎం రేవంత్ నేరుగా కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని సిఫార్సు చేస్తూ గవర్నర్‌కి లేఖ పంపారు.

"నన్ను బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నా కుమార్తె స్వతంత్ర మహిళ ఆమె వ్యాఖ్యలు ఆమెవే" - కొండా సురేఖ

**కీలక పదవుల్లో మార్పులు**

రాష్ట్ర ప్రభుత్వం రెండు కీలక పదవుల్లో కూడా మార్పులు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే టి. మేఘారెడ్డిపై చేసిన వ్యాఖ్యల కారణంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుండి జి.చిన్నారెడ్డిని తొలగించి, ఆ స్థానంలో హైదరాబాద్ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని నియమించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియమితులయ్యారు.

## హైకమాండ్‌ను రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేసి

# నన్ను బర్తరఫ్ చేయించారు

మంత్రివర్గం నుంచి తనను బర్తరఫ్ చేయాలన్న నిర్ణయంపై కొండా సురేఖ స్పందించారు. తనని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండించారు. నిర్ణయానికి ముందు తన వివరణ తీసుకోవాల్సిందని తెలిపారు. తన కుమార్తె వ్యాఖ్యలకు తననెలా బాధ్యురాలిని చేస్తారని ప్రశ్నించారు. తన కుమార్తె స్వతంత్ర మహిళ అని, ఆమె వ్యాఖ్యలు ఆమెవేనని పేర్కొన్నారు. మీడియాకు ఇచ్చిన నోట్‌లో ఊరు, పేరు లేదు. ఉరిశిక్ష పడిన ఖైదీని కూడా చివరి కోరిక అడుగుతారన్న కొండా సురేఖ తనను మాత్రం ఏ వివరణ అడగకుండానే తొలగించారని, తనను ఇలా ఏకపక్షంగా తొలగించటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తొలగించడం అధిష్ఠానానికి కూడా ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్టుబట్టి తనని బర్తరఫ్ చేయిస్తున్నారని, 'బర్తరఫ్ చేస్తారా? నన్ను వెళ్లిపోమ్మంటారా' అని అధిష్ఠానాన్ని బ్లాక్‌మెయిల్ చేశారని ఆమె ఆరోపించారు.



తన మీద, తన మాజీ ఓఎస్డీ మీద కుట్రలు చేస్తున్నారని, దీని వెనక వేం నరేందర్‌రెడ్డి, పొంగులేటి, కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మరికొందరు ఉన్నారన్నారు. అందరూ కలిసి కావాలని కక్షగట్టి నన్ను, సుమంత్ కుటుంబాన్ని వేధించారని విమర్శించారు. సుమంత్‌పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

"సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీపై నేను ఎలాంటి విమర్శలు చేయలేదు. ఒకప్పుడు మల్లు రవి కూడా ఒకప్పుడు కాంగ్రెస్‌ను తిట్టారు. మాజీ సీఎం రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని తిట్టారు. నా కుమార్తె వ్యాఖ్యలకు నాపై చర్యలు తీసుకోవటం బాధాకరం. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవి తెచ్చుకున్నారని తిట్టినవారికి పదవులు ఇచ్చారు. నన్ను తొలగించినందుకు ఏమీ బాధపడటం లేదు. కారణం చెప్పకుండా తొలగించడమే చాలా బాధాకరం. బీసీ మహిళను ఇలా అవమానకరంగా తొలగించటం బాధాకరం. కారణం చెప్పకుండా తొలగించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. కారణం చెప్పాల్సిన బాధ్యత సీఎం, ఏఐసీసీపై ఉంది" - కొండా సురేఖ

మంత్రిగా తనకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని, తన ప్రమేయం లేకుండానే తన శాఖలో నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. తనకు తెలియకుండా తన ఓఎస్డీ సుమంత్‌ను తప్పించారని, అభివృద్ధి విషయంలో తన నియోజకవర్గంపై వివక్ష చూపారని విమర్శించారు. తన శాఖలోని అంశాలపై కడియం శ్రీహరి జోక్యం చేసుకున్నారని, తన శాఖలోని అధికారులతో కడియం సమీక్షలు నిర్వహించారని తెలిపారు.

**ప్రజల్లో వ్యతిరేకత ఉంది**

మంత్రులందరూ సంతోషంగా ఉన్నారా గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని సురేఖ కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరూ సంతోషంగా లేరనే విషయం అందరికీ తెలుసనని తెలిపారు. ఇప్పటికైనా అందరూ బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడాలని సూచించారు. ప్రజలకు సేవ, అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలో ఉందని, పనుల జరగాలంటే ఎవరివద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపించారు. ఇస్తామన్న హామీలు నెరవేర్చకపోవటం వల్ల ప్రజల్లో వ్యతిరేకత ఉందని స్పష్టం చేశారు.

**ఎమ్మెల్యేగా కొనసాగుతా**

క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిదని సూచించారు. తాను పునరాలోచించుకోమని చెప్పనని, పార్టీ తీరు మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలని, రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. తనవైపు ఒక వేలు చూపితే రేవంత్‌రెడ్డి వైపు నాలుగువేళ్లు చూపుతాయని ఎద్దేవా చేశారు. ప్లాన్-బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదనిఎమ్మెల్యేగా కొనసాగుతానని, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

**ఇంకా ఆలోచించుకోలేదు**

తన కుమార్తె వ్యాఖ్యలను తాను ఖండించాల్సిన అవసరం లేదన్న సురేఖ తన కుమార్తె వ్యక్తిగత అభిప్రాయాన్ని తప్పుపట్టే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. అధిష్ఠానానికి తాను ఇచ్చిన లేఖను మీడియాకు ఇస్తున్నానని, భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదని తెలిపారు. జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏం నిర్ణయం తీసుకున్నారని ఆమె నిలదీశారు. తాను తప్పు చేయలేదని, తనకు పశ్చాత్తాపం లేదని కొండా సురేఖ వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్ఆర్ తర్వాత రేవంత్ రెడ్డినే ఎక్కువ అభిమానించానని, రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని తానే ముందు కోరుకున్నానని పేర్కొన్నారు.

**సంతోషంగా ఉంది**

తనపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నానన్న కొండా సురేఖ తన వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరమని తెలిపారు. తన కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదని అభిప్రాయపడ్డారు. "నన్ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడాన్ని ఖండిస్తున్నా. రాజీనామా చేయమని నన్నెవరూ అడగలేదు. నా వివరణ వినకుండా నేరుగా తొలగించటం సరికాదు. నిర్ణయానికి ముందు నా వివరణ తీసుకోవాల్సింది. నా కుమార్తె వ్యాఖ్యలకు నన్నెలా బాధ్యురాలిని చేస్తారు?. నేను తప్పు చేయలేదు. నాకు పశ్చాత్తాపం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకోవాలి. వైఎస్ఆర్ తర్వాత రేవంత్‌రెడ్డినే ఎక్కువ అభిమానించాను. రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు, సీఎం కావాలని నేనే ముందు కోరుకున్నా. నాపై కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని భావిస్తున్నా. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఆలోచించుకోలేదు. నా వల్ల ముగ్గురు బీసీ మహిళలకు పదవులు రావటం సంతోషకరం. నా కోసం చిన్నారెడ్డిపై వేటు వేయటం సరికాదు"

## అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

-మొదటిపేజీ తరువాయి

పేరు చాలా దేశాల్లో సుపరిచితమన్న రేవంత్ రెడ్డి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ తన గళం వినిపిస్తూనే ఉంటారని పేర్కొన్నారు. తన ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పోరాటానికైనా సిద్ధంగా ఉంటారని కొనియాడారు. మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని, మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తైతే రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనమని, ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పామని, చేసి చూపిస్తామని, నాలాలపై ఆక్రమణలు తొలగిస్తామని, మురుగు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

"మీరాలం ట్యాంక్‌పై రూ.500 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం. మీరాలం కేబుల్ బ్రిడ్జి పూర్తయితే.. రవాణాపరంగా, పర్యాటకంగా ప్రయోజనం. ఇప్పటికే ఆరాంఘర్, మూసారాంబాగ్ వంతెనల నిర్మాణం పూర్తి చేశాం. పాతబస్తీ మెట్రోను పూర్తి చేస్తామని చెప్పాం చేసి చూపిస్తాం. నాలాలపై ఆక్రమణలు తొలగిస్తాం. మురుగు సమస్య లేకుండా చేస్తాం. ఎక్కడైనా పేదల ఇళ్లు తొలగిస్తే ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకుంటాం. కొన్ని శతాబ్దాలుగా ఈ నగరంలో హిందూ- ముస్లింలు కలిసి జీవిస్తున్నారు. హిందూ-ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోంది" - రేవంత్ రెడ్డి, సీఎం

**గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారు**

కొన్ని శతాబ్దాలుగా ఈ నగరంలో హిందూ- ముస్లింలు కలిసి జీవిస్తున్నారని, హిందూ-ముస్లింల సమిష్టి కృషితోనే ఈ నగరం అభివృద్ధి చెందుతూ వస్తోందని, మూసీ పునరుజ్జీవనం చేపడితే బీజేపీ నేతలు తప్పు పడుతున్నారని వెల్లడించారు. యూపీలో గంగానది, గుజరాత్‌లో సబర్మతి నది ప్రక్షాళన చేపట్టలేదా?, గంగా, సబర్మతి ప్రాజెక్టులను ప్రశంసించిన నేతలు మూసీ ప్రక్షాళనను ఎందుకు తప్పుపడుతున్నారు నిలదీశారు. రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారని విమర్శించారు.

**అభివృద్ధిని అడ్డుకుంటున్నారు**

తననెవవరూ బెదిరించవద్దని, బెదిరిస్తే భయపడనని అన్నారు. స్నేహంతో మాత్రమే తనని గెలవగలరని హితువు పలికారు. తాను ఎవరికీ గులామ్‌ను కాదని దోస్తీకి మాత్రమే గులామ్‌నని సూచించారు. స్నేహం కోసం ఏదైనా చేసే వ్యక్తిని తానని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి గెలుపోటములు సహజమని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ఒవైసీ హాట్ కామెంట్స్**

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నందుకే తాము కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. రేవంత్ రెడ్డిని ఆయన స్టైల్?లోనే పరిపాలన చేయాలని ఒవైసీ సూచించారు. ఇంకా ప్రజల్లోకి రావాలని ఆయన కోరారు. రేవంత్ పాలనలో హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధి చెందాలని కోరారు.

**30 నిమిషాల సమయం ఆదా**

చంచల్‌గూడ-సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభంతో చంచల్ గూడ, సైదాబాద్, ఐఎస్ సదన్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గనున్నాయి. 30 నిమిషాల వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుంది. మొత్తం 3.3 కి.మీ. పొడవురూ.620 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణంతో నల్గొండ ఎక్స్ రోడ్ నుంచి ఒవైసీ ఆస్పత్రి వరకు ఆటంకం లేకుండా ప్రయాణించవచ్చు.

## రైతుల కోసం పాదయాత్ర చేస్తా

-మొదటిపేజీ తరువాయి

మేరకు కేటీఆర్ మాట్లాడుతూ.. మిర్యాలగూడలో రైతు ధర్నాను అడ్డుకునేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. 'పచ్చని పొలాలతో ఉన్న మిర్యాలగూడ ప్రాంతంలో రైతు మహా ధర్నా ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ఆలోచించుకోవాలి. కళ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయి. రైతు డిక్లరేషన్ పేరుతో రాహుల్ ఇచ్చిన హామీ ఏమైంది?, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా రూ. 15 వేలు ఏమైంది?, రైతు బంధు, రైతు బీమా ఎగ్గొట్టింది ఎవరు?, పంటలకు నీళ్లు ఇవ్వమంటే బీఆర్ఎస్ వాళ్ల రక్తం చల్లుతానని రేవంత్ అంటున్నారు.

కౌలు రైతులకు రైతుబంధు, వరి, పత్తికి క్వింటాల్‌కు రూ.500 బోనస్, రూ.2,500 మద్దతు ధర ఇస్తామని ప్రకటించారని తెలిపారు. 2022లో వరంగల్‌లో నిర్వహించిన రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిన హామీలను ధర్నాలో ప్రదర్శించారు. కేసీఆర్ అప్పట్లో కాంగ్రెస్‌ను నమ్మితే గోస పడతారని చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే యూరియా కోసం చెప్పులు లైన్లో పెట్టే రోజు వస్తుందని హెచ్చరించారని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా కావాలంటే పొలం దగ్గరకే వచ్చేదని, ఇప్పుడు యూరియా దొరకని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం, దళితబంధు పోతుందని కేసీఆర్ చెప్పిన మాటలు నిజమవుతున్నాయని వ్యాఖ్యానించారు .

సాగర్‌లో నీళ్లు ఉన్నా పంటలకు నీళ్లు ఇవ్వాలనే సోయి జిల్లాలో ఉన్న మంత్రులకు లేదు. ఉత్తమ్ నీళ్ల మంత్రి కాదు. రైతుల కళ్లలో నీళ్లు నింపుతున్న మంత్రి. ఎంతటి కరువు పరిస్థితి ఉన్నా గతంలో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాం. నీకు ఓట్లేయడమే ఎడమ కాలువ రైతులు చేసిన తప్పా. ఓటేసిన పాపానికి రైతాంగానికి అన్యాయం చేస్తోంది. రైతులకు యూరియా కూడా దొరకడం లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మీసం మెలేసిన కొండా మురళి!

**రాజకీయంలో ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు**

**పదవులు ఉన్నా... లేకున్నా మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది**

**దేనికీ భయపడం : మురళి ట్వీట్**

**హైదరాబాద్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేసిన నేపథ్యంలో ఆమె భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మీసం మెలేయడం చర్చనీయాంశంగా మారింది. బర్తరఫ్ వార్త వెలువడిన వెంటనే గురువారం హైదరాబాద్‌లోని తమ నివాసానికి పెద్దఎత్తున చేరుకున్న మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అనుచరుల ముందుకు వచ్చిన మురళి.. చిరునవ్వుతో కనిపించారు. మొదటి అంతస్తు బాలనీలోకి వచ్చిన మురళి.. అందరూ చూస్తుండగానే మీసం మెలేసి, ఇక వెనక్కి తగ్గేది లేదన్న సంకేతాలిచ్చారు. కొండా మురళి చేసిన ఈ సంజ్ఞకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. రాజకీయంగా కక్షపూరిత చర్యలు చేపట్టినా తాము భయపడబోమని, తమ వర్గం బలం ఏందో నిరూపిస్తామన్న రీతిలో ఆయన వ్యవహరించారని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ పోరాటాన్ని ఎదురొనేందుకు సిద్ధమనే సంకేతాలిచ్చారని చెప్తున్నారు.



**అన్ని దరిద్రాలు ఒక్కటై మాపై కుట్ర**

అన్ని దరిద్రాలు ఒక్కటై తమపై కుట్రపూరితంగా రాజకీయ దాడులు చేశాయని, కానీ తాము దేనికీ భయపడేది లేదని కొండా మురళి పేర్కొన్నారు. సురేఖను మంత్రివర్గం నుంచి బర్ఫ్ చేసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరూ తట్టుకోరు. ఈరోజు మేం ఎదుర్కొంటున్న పరిస్థితులు.. రేపు ఇంకెవరికి ఎదురవుతాయో' అని వ్యాఖ్యానించారు. 'మాకు పదవులు ఉన్నా లేకపోయినా, మా గౌరవం మాకు ఎప్పుడూ ఉంటుంది. ప్రతి విషయానికీ మేం వెంటనే స్పందించకపోవచ్చు. కానీ, జరుగుతున్న ప్రతి ఒక్క పరిణామాన్నీ లోతుగా గమనిస్తూనే ఉంటాం' అని పేర్కొన్నారు. ఎంతటి కష్టాన్నైనా తట్టుకుంటాం. మొండిగా ఎదురెళ్తామని వ్యాఖ్యానించారు. మురళి వ్యాఖ్యలు కొత్త చర్చకు తెరలేపాయి.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం



**నిజామాబాద్ :** పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్ మాలు, డైటీషియన్ శ్రీలేఖ అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే 'జాతీయ పోషణ వారోత్సవాలు' సందర్భంగా హాస్పిటల్‌లో మాట్లాడారు.

**జీవనశైలే వ్యాధులకు కారణం..**

మన జీవనశైలే సర్వరోగాలకు కారణమని వైద్యుడు ఆనంద్ మాలు అన్నారు. నేటి జీవనశైలిలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల టైప్-2 మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), గుండె సంబంధిత సమస్యలు, ఊబకాయం వంటి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ ఇన్?ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఏడాదికి ఒకసారైనా విటమిన్ డీ, విటమిన్ బీ--12, ఐరన్, హిమోగ్లోబిన్ శాతాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్, మితిమీరిన ఉప్పు, నూనె, చక్కెర కలిగిన పదార్థాలను తగ్గించాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం లేదా నడక తప్పనిసరి అని సూచించారు.

**ప్లేట్ పద్ధతిలో పోషకాలు సమకూరాలి**

డైటీషియన్ శ్రీలేఖ మాట్లాడుతూ పోషకాహారం అంటే ఖరీదైన ఆహారం కాదని, మనకు స్థానికంగా లభించే సహజ సిద్ధమైన పదార్థాలతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చన తెలిపారు. ప్రతిరోజూ ఆహారంలో పప్పు ధాన్యాలు, గుడ్లు, పనీర్, మొలకెత్తిన విత్తనాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జొన్నలు, రాగులు, సజ్జలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు. రోజువారీ భోజనంలో ఆకుకూరలు, తాజా కూరగాయలు కాల అనుగుణంగా లభించే పండ్లను తీసుకోవాలన్నారు. రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు తాగాలని సూచించారు. అలాగే మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం తరపున సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ఆస్పత్రి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పోషకాహార కౌన్సెలింగ్ హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంచామన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకుని సూచించారు

# భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**నిర్మల్ :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులన్నింటినీ క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లేదా ఇతర కారణాలతో దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, తిరస్కరణకు గల స్పష్టమైన కారణాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 22ఏ (22ఎ) నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**వరంగల్ :** ధర్మసాగర్ మండలం సాయిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం ప్రారంభించారు. ముందుగా ఉన్నత పాఠశాలలో, తదుపరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇడ్లీ సాంబార్ తో ఉన్న అల్పాహారాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఎంతమంది విద్యార్థులు హాజర్యయ్యారనే వివరాలను ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలకు ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ వచ్చిందా అని, రెమెడియల్ తరగతులు నిర్వహిస్తున్నారని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపూరావును కలెక్టర్ అడిగారు. ఎఫ్ఎల్ఎన్ వర్క్ బుక్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పాఠశాలల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎంతమంది చిన్నారులు హాజరయ్యారని కలెక్టర్ ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కలెక్టర్ మాట్లాడుతూ... రైమ్స్ వచ్చా అని, చార్ట్, గోడలపై వేసిన పక్షులు, జంతువులు బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పాలని అనగా చిన్నారులు వాటి పేర్లను తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అడాలి లక్ష్మి, డీఈవో గిరిరాజు గౌడ్, తహసీల్దార్ బావ్ సింగ్, ఎంఈఓ శ్రీదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ రమాదేవి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా నుంచి బీజేపీ ఫోకస్



**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన జి కిషన్ రెడ్డి సీనియర్ నాయకుడు. ఆయన విద్యార్థి రాజకీయాల నుంచి బీజేపీలో పనిచేశారు. ఏబీవీపీ నుంచి యువ మోర్చా దాకా అక్కడ నుంచి బీజేపీలో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి ఏపీలో పనిచేశారు. ఆయన ఎమ్మెల్యేగా అంబర్ పేట నుంచి మూడు సార్లు గెలిచారు. శాసన సభా పక్ష నాయకుడిగా కూడా వ్యవహరించారు. ఇక గత రెండు పర్యాయాలుగా ఆయన ఎంపీగా గెలిచారు. సికింద్రాబాద్ నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తూ కేంద్రంలో మంత్రిగా ఏడేళ్ళుగా కొనసాగుతున్నారు. తెలంగాణ బీజేపీకి కూడా ఆయన 2023 ఎన్నికలకు ముందు మరోసారి వ్యవహరించారు. ఇంతటి సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్టీ వ్యవహారాలకు పూర్తిగా వాడుకుంటుంది అన్న ప్రచారం సాగుతోంది. బీజేపీ కీలక మార్పులు చేయబోతోంది అని అంటున్నారు. తెలంగాణలో ఈసారి ఎలాగైనా అధికారం అందుకోవాలని బీజేపీ చూస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో చేపట్టబోయే కేంద్ర మంత్రి వర్గ విస్తరణలో బీజేపీ ప్రాతినిధ్యం ఈ రాష్ట్రంలో రెట్టింపు చేయాలని ఆలోచిస్తోంది. ప్రస్తుతం రెండుగా ఉన్న కేంద్ర మంత్రి పదవులను నాలుగు చేయాలని బీజేపీ ఆలోచిస్తోంది అని అంటున్నారు. అంతే కాదు మహిళా బీసీ కోటాను కూడా అనుసరించి మరిద్దరికి కేంద్ర మంత్రి పదవులు ఇస్తారని అంటున్నారు. మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణకు కేంద్ర మంత్రిగా చాన్స్ ఖాయమని అంటున్నారు. అలాగే మల్కాజ్ గిరీ ఎంపీ ఈటెల రాజేందర్ కి కేంద్ర మంత్రి పదవి తథ్యమని అంటున్నారు. వీరిద్దరితో పాటు కొందరి సేవలను పార్టీ కోసం వినియోగించుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కేంద్ర మంత్రిగా సీనియర్ నేతగా ఉన్న కిషన్ రెడ్డిని బీజేపీ పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అని అంటున్నారు. తెలంగాణా నుంచి దక్షిణాది నుంచి బీజేపీ ఫోకస్ పెంచేందుకు ఇది అంటున్నారు. బీజేపీకి పార్లమెంటరీ బోర్డు చాలా కీలకం అని చెబుతున్నారు. ఎవరికి ఎక్కడ టికెట్ ఇవ్వాలన్నా ఈ అత్యున్నత విధాయక మండలి నిర్ణయిస్తుంది. ప్రధాని సహా కీలక నేతలు అంతా ఉండే ఈ బోర్డులోకి కిషన్ రెడ్డిని తీసుకుంటారు అని అంటున్నారు. దాని ద్వారా రానున్న కాలంలో తెలంగాణా రాజకీయాన్ని మరింత ఫోకస్ గా మానిటరింగ్ చేస్తారు అని అంటున్నారు. 2028లో జరిగే ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలి అన్నది కూడా ఇంకా బాగా అధ్యయనం చేసేందుకు ఇది దోహదపడుతుందని అంటున్నారు. అలాగే సమర్థులకు పనిమంతులకు టికెట్ ఇవ్వడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది. అంతే కాదు బీజేపీలో ప్రముఖ నేతలలో ఒకరికి గవర్నర్ చాన్స్ కూడా ఇస్తారని అంటున్నారు. దాని వల్ల ఈ ప్రాంతం మీద బీజేపీ మరింతగా శ్రద్ధ చూపిస్తోంది అన్న సందేశం ఇవ్వాలని అనుకుంటోంది. ఇక రానున్న కాలంలో రాజ్యసభ సీటు వంటి పదవులు కూడా తెలంగాణాకు దక్కవచ్చు అని అంటున్నారు. మొత్తం మీద జాతీయ కార్యవర్గంలో చోటు లేదని భావించే చోట తెలంగాణ నుంచి కిషన్ రెడ్డిని పార్లమెంటరీ బోర్డులోకి తీసుకుంటారు అన్న ప్రచారం సాగుతోంది.

## అకాల మృతి చెందిన కుటుంబాలకు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ పరామర్శ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా



**దామరగిద్ద,సెప్టెంబర్ 3(సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన ఊరబోయిని శ్రీనివాస్,కావలి తిరుపతి కుటుంబాలను తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ పరామర్శించారు.మృతుల నివాసాలకు స్వయంగా వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ కుటుంబ పెద్దలను కోల్పోవడం తీరని లోటని,వారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కష్టకాలంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో దామరగిద్ద మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు,సర్పంచ్ కావలి మొగులప్ప ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ నాయకులు శివకుమార్ ముదిరాజ్, మహిపాల్ ముదిరాజ్,గ్రామ పెద్దలు,ముదిరాజ్ మహాసభ కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబాలకు తమ మద్దతు తెలిపారు.

## నర్సు ఉకే శిరీష హత్యకు నిరసనగా ఉసిరికాయలపల్లిలో 'తుడుం దెబ్బ'ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.!



**కారేపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో గొంతు నులిమి దారుణ హత్యకు గురైన గిరిజన యువతి, నర్సు శిరీష మృతికి న్యాయం జరగాలంటూ ఉసిరికాయలపల్లి పంచాయతీలో ఆదివాసి హక్కుల పోరాట సమితి 'తుడుం దెబ్బ'ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన మరియు నిరసన ర్యాలీ నిర్వహించారు.గ్రామంలోని ఆదివాసి నాయకులు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిరీష ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. న్యాయం కోసం ఉసిరికాయలపల్లి గర్జన ఈ సందర్భంగా 'తుడుం దెబ్బ' సంఘం నాయకులు, ఉండం శ్రీనివాస్ మాట్లాడుతూ...చదువుకుని సమాజానికి సేవ చేయాలనే ఆశయంతో నర్సుగా పనిచేస్తున్న ఒక గిరిజన ఆడబిడ్డపై లైంగిక దాడికి యత్నించి,ఇంతటి అమానుషానికి ఒడిగట్టడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు.ఘటన ఎక్కడో తుక్కుగూడలో జరిగినా,బాధితురాలికి న్యాయం జరగాలనే డిమాండ్ ఉసిరికాయలపల్లి నుంచే గట్టిగా వినిపించాలని,సర్పంచ్ వరలక్ష్మిరాజు పిలుపునిచ్చారు.నిందితుడికి కఠిన శిక్ష పడాల్సిందే.!హత్యకు పాల్పడిన మెకానిక్ సనావుల్లా ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి నిందితుడికి ఉరిశిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మరే గిరిజన ఆడబిడ్డకు ఇలాంటి అన్యాయం జరగకుండా చట్టాలు కఠినంగా అమలు కావాలని నినాదాలు చేశారు.ఈ నిరసన ర్యాలీలో స్థానిక పంచాయతీ ప్రజలు,ఆదివాసి సంఘాల ప్రతినిధులు ఒకే తాటిపైకి వచ్చి తమ ఐక్యతను చాటారు.శిరీష కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 4 న మాంసం ఠ బీఫ్ దుకాణాల మూసివేత జీహెచ్ఎంసీ ఆదేశాలు

**హైదరాబాద్,** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 04 సెప్టెంబర్ 2026న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలతో పాటు రిటైల్ మాంసం ఠ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలు, మాంసం ఠ బీఫ్ దుకాణాల మూసివేతను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

## చంచల్గూడ - సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు చంచల్ గూడ ? సంతోష్ నగర్ స్టీల్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు,16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగింది. ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించి ఫ్లైఓవర్ ను పరిశీలించారు.

# 41ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు..






**మండల,జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బర్మ రామ్మోహన్‌రావు పదవీ విరమణ..**

**మేడ్చల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** మేడ్చల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా 41సంవత్సరాల పాటు సేవలందించిన బర్మ రామ్మోహన్‌రావు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది,కుటుంబ సభ్యులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

**దూలపల్లి నుంచి విద్యారంగం వరకు..**

1965 ఆగస్టు14న దూలపల్లి గ్రామంలో సరోజినీదేవి,లక్ష్మీనారాయణ దంపతులకు రామ్మోహన్‌రావు జన్మించారు.1నుంచి7వ తరగతి వరకు ప్రాథమిక విద్యను స్వగ్రామం దూలపల్లిలో,8 నుంచి 10వ తరగతి వరకు బోయిన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యసించారు. అనంతరం మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,మేడ్చల్ ప్రభుత్వ కళాశాలలో వృత్తి విద్యా శిక్షణ పూర్తి చేశారు.హైదరాబాద్ కాచిగూడలోని భద్రుక కళాశాల నుంచి బీకాం డిగ్రీ పొందారు.

**1985లో ఉద్యోగ ప్రస్థానం..**

1985 నవంబర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.వృత్తి నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకునేందుకు మసాబ్‌ట్యాంక్, రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇన్‌సర్వీస్ శిక్షణ పొందారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు..**

విద్యారంగంలో అంకితభావంతో సేవలందించిన రామ్మోహన్‌రావు మండల స్థాయి,జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు.విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన కల్పిస్తూవారి నైపుణ్యాభివృద్ధికి కృషి చేశారు.

**ఉపాధ్యాయ సంఘంలో కీలక బాధ్యతలు..**

విద్యారంగంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా ఆయన కృషి చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తనవంతు పాత్ర పోషించారు.

**బషీరాబాద్‌లోనూ సేవలు..**

2018లో వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అనంతరం 2022లో తిరిగి మేడ్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చి పదవీ విరమణ వరకు విధులు నిర్వర్తించారు.

**నిగర్వి..నిరాడంబరుడు**

నిష్కల్మషం,నిగర్వి,నిరాడంబరత,మృదుస్వభావం, మితభాషిత్వంతో రామ్మోహన్‌రావు తోటి ఉపాధ్యాయులు,విద్యార్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు.పదవీ విరమణ సందర్భంగా రామ్మోహన్‌రావుకు పాఠశాల వర్గాలు, పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో సన్మాన పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఆయన సేవలకు గాను గురువారం మండల ఎంఈఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలి..





**కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యంపై బీఆర్ఎస్ నిరసన..**

**22-ఏ భూముల విముక్తి కోసం పోరాటం కొనసాగిస్తాం:..**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** 22-ఏ 039షేధిత భూముల జాబితాలో ఉన్న భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి1000రోజులు పూర్తవుతున్నా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన భూముల కారణంగా ఏళ్ల తరబడి హక్కులు కలిగి ఉన్న భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తమ సొంత భూములపై హక్కులు ఉన్నప్పటికీ 22-ఏ జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు,క్రయవిక్రయాలు,ఇతర చట్టబద్ధమైన లావాదేవీలు నిలిచిపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా,మానసికంగా ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు.అర్హత కలిగిన భూ యజమానుల భూములను పరిశీలించి,నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. 22-ఏ నిషేధిత భూముల సమస్య పరిష్కారం అయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.బాధిత భూయజమానులకు అండగా నిలిచి,వారి హక్కుల పరిరక్షణ కోసం అవసరమైన అన్ని వేదికలపై పోరాటం చేస్తామని తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి,అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,భూ బాధితులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ 22-ఏ భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య**

**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జిల్లా వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల,చెన్నూరు ,లక్షెట్టిపేట,బెల్లంపల్లి, మందమర్రిలో గల అన్ని న్యాయస్థానాల్లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ లోక్ అదాలత్‌లో రాజీకి అనుకూలమైన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు,చెక్ బౌన్స్,పెట్టీ కేసులతో పాటు ఇతర కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న కేసులను పరస్పర రాజీ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు.కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.వీరయ్య సూచించారు.

## కామారెడ్డి టు అన్నారం వెళ్లే బస్సు ప్రారంభం..




**కామారెడ్డి,సెప్టెంబర్03(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామం మీదుగా కామారెడ్డి పట్టణానికి బస్సు సౌకర్యం కావాలని డిపో మేనేజర్ ని గ్రామస్తులు కలిసి కోరారు. డిపో మేనేజర్ సానుకూలంగ స్పందించి గురువారం బస్సును పంపించారు.ఈ బస్సు రోజు మధ్యాహ్నం కామారెడ్డికి 11-45 నిమిషాలు నుండి వయా పోసానిపేట మీదుగా అన్నారం వెళ్లి మళ్లీ పోసానిపేట మీదుగా కామారెడ్డి వెళ్తుందని డిపో మేనేజర్ తెలిపారు.బస్సు ముందట కొబ్బరికాయ కొట్టి గ్రామస్తులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం,ఉపసర్పంచ్ అంజయ్య, మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ వార్డు మెంబర్స్,గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిపో మేనేజర్ సిఐ లింగమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శపాఠశాల విద్యార్థినీలకు బంగారు రజిత పథకాలు..






**కామారెడ్డి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2026 హైదరాబాదులోని కాటేదాన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు.ఈ ఛాంపియన్షిప్ లో తెలంగాణ ఆదర్శపాఠశాల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ నుండి ఏ.లితిన 9వ తరగతి చదువుతున్న అమ్మాయి పాల్గొనడం జరిగింది.ఈ ఛాంపియన్షిప్ లో లితున కుంగ్ ఫు కాటా అనే విభాగంలో బంగారు పతకం మరియు కుంగ్ ఫు స్పేరింగ్ లో రజిత పథకాన్ని సాధించింది.ఈ అమ్మాయి బంగారు,రజిత పథకాలను మార్షల్ ఆర్ట్స్ లో సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ అభినందించడం

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఐదుగురికి జైలు..




**మేడ్చల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు నమోదు చేసిన 9 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గురువారం మేడ్చల్‌లోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,7వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసులను విచారించిన న్యాయస్థానం నిందితులకు మొత్తం రూ.13,400జరిమానా విధించడంతో పాటు ఐదుగురికి సాధారణ జైలు శిక్ష ఖరారు చేసింది. ఇందులో ఒకరికి 3రోజుల జైలు శిక్ష,మరో నలుగురికి 2రోజుల చొప్పున జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మద్యం తాగి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని,జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.

## రామంతపూర్ యువ బాడీబిల్డర్ కార్తీక్ చారికి గడ్డం సాయి కిరణ్ ఘన సన్మానం..



**రామంతాపూర్,సెప్టెంబర్03 (సూర్యరేఖ)**హైదరాబాద్‌లో ఆగస్టు 29,30 తేదీల్లో నిర్వహించిన ఐసిన్ హైదరాబాద్ నేషనల్ బాడీబిల్డింగ్ ఛాంపియన్షిప్ లో రామంతపూర్‌కు చెందిన 26ఏళ్ల వడ్ల కార్తీక్ చారి ప్రతిభ కనబరిచి మూడు పతకాలు సాధించారు.మొదటిసారిగా పాల్గొన్న కార్తీక్ చారి మెన్స్ బాడీబిల్డింగ్--ఫస్ట్ టైమర్ విభాగంలో 2వ స్థానం,మెన్స్ మస్కల్ మోడల్ విభాగంలో టాప్5, మెన్స్ ఫిట్నెస్--ఫస్ట్ టైమర్ విభాగంలో పార్టిసిపేషన్ మెడల్ సాధించారు.మొదటి ప్రయత్నంలోనే మూడు పతకాలు సాధించి రామంతపూర్‌కు గర్వకారణంగా నిలిచిన కార్తీక్ చారిని గడ్డం సాయికిరణ్ ఘనంగా సన్మానించి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దారం వెంకటేష్,పవన్ పాల్గొని కార్తీక్ చారి తల్లిదండ్రులు వడ్ల శ్రీనివాస్ చారి,వడ్ల జ్యోతి మరియు ఆయన కోచ్ చక్రవర్తికి అభినందనలు తెలిపారు.“యువత క్రీడల్లో రాణిస్తే సమాజానికి స్ఫూర్తి.. కార్తీక్ చారి విజయం మరెందరో యువతకు ఆదర్శం.”మని గడ్డం సాయికిరణ్ పేర్కొన్నారు.

## ఉద్యోగుల డిమాండ్ల సాధనకు..సెప్టెంబర్10న ఛలో హైదరాబాద్..

ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి..

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి..

పీఆర్సీ,పెండింగ్ డీఏలు,బిల్లులు వెంటనే చెల్లించాలి..

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి



**మరిపెడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 10న నిర్వహించనున్న‘ఛలో హైదరాబాద్’ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా నుంచి ఉద్యోగులు,ఉపాధ్యాయులు ,పెన్షనర్లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలు దశల్లో ఆందోళనలు నిర్వహించినట్లు తెలిపారు.సీపీఎస్‌ను రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ,పెండింగ్ డీఏల చెల్లింపు,ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారం,ఆరోగ్య పథకం అమలు తదితర సమస్యలపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించి సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో కదం తొక్కాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ అజీజ్,మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లింగా నాయక్,ప్రభాకర్‌రావు, గోవర్ధన్,మంగు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సీనియారిటీ ప్రాతిపాదికన ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు..



**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలోని ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం సీనియారిటీ ప్రాతిపదికన కౌన్సెలింగ్ నిర్వహించారు. గురువారం స్థానిక సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఉద్యోగుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు కౌన్సెలింగ్ నిర్వహించారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. .మొత్తం 105క్వార్టర్లు అందుబాటులో ఉండగా ,కేటాయింపుల కోసం 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, సీనియారిటీని ప్రాతిపాదికగా తీసుకుని పారదర్శక విధానంలో కౌన్సెలింగ్ నిర్వహించగా,అర్హత కలిగిన 24మంది ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించామని అధికారులు తెలిపారు.క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్,ఓఎస్ (పర్సనల్ డిపార్ట్‌మెంట్) ఎం. రాయలింగు,మేనేజ్‌మెంట్ ట్రైనీ సివిల్ ఆర్. వీణతో పాటు పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పర్యవేక్షించి, ఉద్యోగుల సమక్షంలో క్వార్టర్ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేశారు.

# 41ఏళ్ల సేవకు ఘన వీడ్కోలు..







Government of Telangana
Department of School Education

TELANGANA RISING
CURE - PURE - RARE

Letter of Commendation for Outstanding Service Rendered in the Department of School Education

Dear Shri / Smt. B RAM MOHAN RAO ,

Working as Vocational Instructor at ZPHS MEDCHAL (B) .

With a heart full of gratitude and respect, the Department of School Education records its sincere appreciation for your long, dedicated, and inspiring service.

For years, your service has gone well beyond the delivery of lessons — you have shaped lives, nurtured dreams, and quietly built the future of our country through the minds and hearts of your students. In every child you guided, every doubt you patiently answered, every encouraging word you spoke, and every value you instilled — you created a legacy that will continue to live on for generations.

Your service has been a beacon of commitment, compassion, and integrity. Classrooms may forget the dates and facts, but they will forever remember the warmth of your presence, the strength of your guidance, and the kindness that defined your work. Few callings are as noble as moulding young minds, and you have served this calling with unmatched grace and dedication.

As you step into a new chapter of life, we offer our deepest thanks for your relentless service to education and to society. We wish you a peaceful, joyful, and fulfilling retired life — one filled with good health, contentment, cherished memories, and precious time with your loved ones.

May the coming years give you the freedom to pursue your passions, to rest, to reflect, and to celebrate a life lived in the service of others.

Date: 24.08.2026

Dr. E. Naveen Nicolas, IAS
Director of School Education &
State Project Director, Samagra Siksha
Government of Telangana

### మండల,జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బర్మ రామ్‌మోహన్‌రావు పదవీ విరమణ..

**మేడ్చల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** మేడ్చల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా 41సంవత్సరాల పాటు సేవలందించిన బర్మ రామ్‌మోహన్‌రావు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సిబ్బంది,కుటుంబ సభ్యులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

**దూలపల్లి నుంచి విద్యారంగం వరకు..**

1965 ఆగస్టు14న దూలపల్లి గ్రామంలో సరోజినీదేవి,లక్ష్మీనారాయణ దంపతులకు రామ్‌మోహన్‌రావు జన్మించారు.1నుంచి7వ తరగతి వరకు ప్రాథమిక విద్యను స్వగ్రామం దూలపల్లిలో,8 నుంచి 10వ తరగతి వరకు బోయిన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యసించారు. అనంతరం మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్,మేడ్చల్ ప్రభుత్వ కళాశాలలో వృత్తి విద్యా శిక్షణ పూర్తి చేశారు.హైదరాబాద్ కాచిగూడలోని భద్రుక కళాశాల నుంచి బీకాం డిగ్రీ పొందారు.

**1985లో ఉద్యోగ ప్రస్థానం..**

1985 నవంబర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా ఉపాధ్యాయుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.వృత్తి నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకునేందుకు మసాబ్‌ట్యాంక్, రామంతాపూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇన్‌సర్వీస్ శిక్షణ పొందారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు..**

విద్యారంగంలో అంకితభావంతో సేవలందించిన రామ్‌మోహన్‌రావు మండల స్థాయి,జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు.విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన కల్పిస్తూవారి నైపుణ్యాభివృద్ధికి కృషి చేశారు.

**ఉపాధ్యాయ సంఘంలో కీలక బాధ్యతలు..**

విద్యారంగంతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా ఆయన కృషి చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకేషనల్ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పనిచేసి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం తనవంతు పాత్ర పోషించారు.

**బషీరాబాద్‌లోనూ సేవలు..**

2018లో వికారాబాద్ జిల్లా బషీరాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. అనంతరం 2022లో తిరిగి మేడ్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చి పదవీ విరమణ వరకు విధులు నిర్వర్తించారు.

**నిగర్వి..నిరాడంబరుడు**

నిష్కల్మషం,నిగర్వి,నిరాడంబరత,మృదుస్వభావం, మితభాషిత్వంతో రామ్‌మోహన్‌రావు తోటి ఉపాధ్యాయులు,విద్యార్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు.పదవీ విరమణ సందర్భంగా రామ్‌మోహన్‌రావుకు పాఠశాల వర్గాలు, పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో సన్మాన పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఆయన సేవలకు గాను గురువారం మండల ఎంఈఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000రోజుల పాలనపై కల్లూరులో బీఆర్‌ఎస్ రైతు గర్జన..

### 400ట్రాక్టర్లతో భారీ ర్యాలీ..రైతుల సమస్యలపై సండ్ర వెంకటవీరయ్య సమరశంఖం..



**ఖమ్మం,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం1000రోజుల పాలనలో రైతులకు చేసిందేమీ లేదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటవీరయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ..రైతుల పక్షాన బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఆయన ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కల్లూరులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో భారీ రైతు ర్యాలీ నిర్వహించారు.400 ట్రాక్టర్లతో చెన్నూరు నుంచి కల్లూరు సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో రైతులు,బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ...సీతారామ ప్రాజెక్టు ద్వారా తల్లాడ, కల్లూరు ప్రాంత రైతులకు గోదావరి జలాలను పూర్తిస్థాయిలో అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అవసరమైతే ఇరిగేషన్ కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.యూరియా కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని, చివరకు చెప్పులు,ఆధార్ కార్డులు లైన్లో పెట్టుకునే దుస్థితి ఏర్పడిందని సండ్ర విమర్శించారు. యూరియా కోసం యాప్ విధానం తీసుకొచ్చి రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.రైతుబంధు ,రైతుబీమా, సీతారామ ప్రాజెక్టు వంటి కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమని సండ్ర పేర్కొన్నారు.కల్లూరు ప్రాంత రైతాంగానికి సాగునీరు అందుతున్నదంటే అది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు,కృషి ఫలితమేనని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో 100రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిన ఆరు గ్యారెంటీలు,13 డిక్లరేషన్లు,420 హామీలు 1000రోజులు పూర్తయినా



ఎందుకు అమలు చేయలేదని సండ్ర ప్రశ్నించారు. రైతులు,మహిళలు, ఉద్యోగులు,పేదలు సహా ఏ వర్గం కూడా కాంగ్రెస్ పాలనపై సంతృప్తిగా లేదని విమర్శించారు. అదేవిధంగా కల్లూరు మున్సిపాలిటీలో పని చేస్తున్న సిబ్బందికి 9నెలల నుండి జీతభత్యాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక్క పిలుపుతో భారీ ఎత్తున తరలివచ్చిన రైతు సోదరులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రైతులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యా సంస్థల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.గురువారం భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు.విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు.మ్యాపింగ్ కాని,అసమానతల జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులు,వారు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,తహసిల్దార్ బికర్ణదాస్‌తో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీసర్వే,సాదా బైనామా, భూభారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీసర్వేలో నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయి,గ్రామ రిజిస్టర్లలో వివరాలను నమోదు చేసి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీసర్వే,ఓటరు జాబితా సవరణ,నోటీసుల జారీ,విచారణ ప్రక్రియలను పరిశీలించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి,తుది దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.భోజనశాల, వంటశాలను పరిశీలించి ఆహార తయారీలో పరిశుభ్రత పాటించాలని,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా








లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని,అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడిగా తైదల జంపన్న..

మాదిగ జాతి ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తా..

తైదల జంపన్న





**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మందమర్రి మండలం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్పీఎస్)నూతన మండల కమిటీని గురువారం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారు.ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా ఎంఆర్పీఎస్ ఇన్‌చార్జి,దళిత రత్న అవార్డు గ్రహీత లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ప్రకటించారు.మండల అధ్యక్షుడిగా తైదల జంపన్న మాదిగ,అధికార ప్రతినిధిగా వేల్పుల చిరంజీవి,ప్రధాన కార్యదర్శిగా వేల్పుల రవి, ఉపాధ్యక్షుడిగా ఆత్మకూరి శివ,కార్యదర్శులుగా పొన్నాల శేషికాంత్,వేల్పుల సిద్ధార్థలను నియమించారు.మండల కమిటీలో మరో 13మందికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి 80మందికి పైగా మాదిగలు హాజరై తైదల జంపన్న మాదిగను ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జంపన్న మాట్లాడుతూ...మంద కృష్ణ మాదిగ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా రానున్న రోజుల్లో మాదిగ జాతి ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.సమాజ హక్కులు,సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ,చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జి జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, వెంకటాపూర్ గ్రామ ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు సతీష్, మామిడిగట్టు ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు వేల్పుల నర్సయ్య,మాజీ వెంకటాపూర్ అధ్యక్షుడు మెరుగు రమేష్,ఆదిల్పేట్ మాజీ అధ్యక్షుడు మధునయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత హరీష్‌ను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హబ్సిగూడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రమాదంలో గాయపడిన హబ్సిగూడ డివిజన్ బీజేపీ నాయకులు కక్కిరేణి హరీష్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా హరీష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,చాందు పాషా,సురం శంకర్,శ్రీను,అద్వైత్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు..



**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు.చిన్నారుల వేషధారణలు,ఉట్టి కొట్టే కార్యక్రమంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.తెలంగాణలో పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు,మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ తెలిపారు. పండుగల విశిష్టతను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్,శ్రీకాంత్ గౌడ్,శ్రీలత,బాల్ లక్ష్మి,లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి..

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి పిలుపుమేరకు హబ్సిగూడ, రామంతపూర్,వెంకటరెడ్డినగర్ డివిజన్లలో బైక్ ర్యాలీలు,నిరసన ప్రదర్శనలు..



**హబ్సిగూడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు.శాసనసభకు హాజరుకాకుండా,ప్రజల సమస్యలపై గళం వినిపించకుండా ఆయన ఎప్పుడూ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు.ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ జీతభత్యాల కోసం రూ.1.24కోట్లు,భద్రత, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు,ఇతర సౌకర్యాల కోసం మరో రూ.21కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతోందని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగపడని పదవిని కొనసాగించడం సరికాదని, కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1నుంచి5వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.గురువారం హబ్సిగూడ, రామంతాపూర్,వెంకట్ రెడ్డినగర్ డివిజన్ల పరిధిలో నిర్వహించిన బైక్ ర్యాలీ,నిరసన కార్యక్రమాల్లో పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కేసీఆర్ వెంటనే ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన సభను విజయవంతం చేయాలని ఆయన కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ టౌన్ కమిటీ ఏర్పాటుకు నాయకులు,కార్యకర్తల సమావేశం..

పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి..

నూతన కమిటీలో పనిచేయాలనుకునే వారికి అవకాశం..

డోర్నకల్‌లో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరాలి..

పీసీసీ అబ్జర్వర్ అవేజ్ ఖాన్,టౌన్ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్






**మరిపెడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ కమిటీ ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీసీసీ అబ్జర్వర్ అవేజ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అవేజ్ ఖాన్,పానుగోత్ రాంలాల్ మాట్లాడుతూ...ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు నూతన పట్టణ కమిటీ ఏర్పాటుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్టీలో పనిచేయాలనే ఆసక్తి ఉన్న నాయకులు,కార్యకర్తలు కమిటీలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి,మండల అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్,మాజీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ ఎంపీటీసీ అంబరీష్,కోఆప్షన్ సభ్యులు అజీజ్,గుండగాని వెంకన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,సయ్యద్ సర్వర్ భాయ్,నాలుగో వార్డు అధ్యక్షుడు యాకూబ్ పాషా,ఐదో వార్డు అధ్యక్షుడు బోడ రవి,నాయకులు అప్సర్,పట్టణ వార్డుల కౌన్సిలర్లు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..



సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా..సమస్యలు పరిష్కరిస్తామని డిప్యూటీ కమిషనర్ హామీ

**మేడ్చల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్‌లో పనిచేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ...గత ఎనిమిది నెలలుగా కార్మికులకు యూనిఫాంలు,సబ్బులు,నూనె,చీపురు కట్టలు,చేతి తొడుగులు,ముఖానికి ధరించే ముసుగులు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి నెల టీడీఎస్,వృత్తి పన్ను పేరుతో మున్సిపల్ కార్మికుల జీతాల నుంచి జవాన్లకు రూ.520,ట్రాక్టర్ డ్రైవర్లకు రూ.700చొప్పున కోత విధిస్తున్నారని,ఈ కోతలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు లేకపోవడంతో విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే గుర్తింపు కార్డులు అందించాలని కోరారు. కార్మికుల జీతాల నుంచి కోత విధించిన మొత్తాలను తిరిగి చెల్లించాలని,ప్రతి వారంలో ఒక రోజు వారాంతపు సెలవు ఇవ్వాలని కోరారు.ఉద్యోగుల జీతాల నుంచి ఈఎస్ఐ,పీఎఫ్ పేరుతో కోత విధిస్తున్న మొత్తాలకు సంబంధించిన ఆధారాలను వెంటనే అందించాలని, కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు.

**సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ..**

ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుధాన్షు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్మికులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ముఖ్యంగా గుర్తింపు కార్డులను వారం రోజుల్లో అందజేస్తామని తెలిపారు.మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లలో మున్సిపల్ కార్మికులతో పనులు చేయిస్తున్న ఘటనలపై చర్యలు తీసుకుంటామని,తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.మిగతా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నాను విరమించారు.



**25 మందితో నూతన కమిటీ ఎన్నిక..**

ధర్నా అనంతరం మున్సిపల్ కార్మికుల కమిటీని ఏర్పాటు చేశారు.25 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా సీఐటీయూ మండల కార్యదర్శి నరేష్,కార్యదర్శిగా మల్లేష్,అధ్యక్షులుగా ప్రవీణ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మహేష్,కృష్ణ,ప్రదీప్,ప్రభావతి, సుధాకర్లను, సహాయ కార్యదర్శులుగా కుమార్,రవి, స్వామి,గీత ,వెంకన్న, రాజేష్లను ఎన్నుకున్నారు. నిర్వాహక కార్యదర్శులుగా మల్లేష్, నాగరాజు, మధు,కోశాధికారిగా లక్ష్మారెడ్డి ఎన్నికయ్యారు.కమిటీ సభ్యులుగా రాణి,భాగ్యమ్మ,మల్లేష్,యాకయ్య, సుశీల,లక్ష్మి,రాము,రవి తదితరులను ఎన్నుకున్నారు.

## అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు..



**బెల్లంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** బెల్లంపల్లి, పట్టణ పరిధిలో మున్సిపల్ అనుమతులు లేకుండా,భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.పట్టణంలో అక్రమ నిర్మాణాలను నియంత్రించడంతో పాటు పట్టణ ప్రణాళిక,భవన నిర్మాణ అనుమతుల నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.చర్యల్లో భాగంగా బెల్లంపల్లి బస్తీ ప్రాంతంలో బేస్‌మెంట్ దశలో ఉన్న అక్రమ నిర్మాణాన్ని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అలాగే జాతీయ రహదారి--363ను ఆనుకొని గ్రౌండ్‌ఫ్లోర్ పిల్లర్ల దశలో ఉన్న మరో అక్రమ నిర్మాణాన్ని కూడా తొలగించారు.సంబంధిత నిర్మాణాలకు మున్సిపల్ భవన నిర్మాణ అనుమతులు లేకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.76 జీవో కింద హక్కులు లేదా పట్టా పొందిన భూముల యజమానులు సైతం ఇంటి లేదా భవన నిర్మాణం చేపట్టే ముందు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుంచి భవన నిర్మాణ అనుమతి పొందాలని సూచించారు.కేవలం76జీవో లేదా భూ హక్కు పత్రాలు కలిగి ఉన్నంత మాత్రాన భవన నిర్మాణానికి అనుమతి లభించినట్లు భావించరాదని స్పష్టం చేశారు.ఇంకా పట్టాలు పొందని వారు కూడా తమ వద్ద ఉన్న సంబంధిత పత్రాలతో నిర్మాణ పనులు ప్రారంభించే ముందు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించి,తమ స్థలానికి వర్తించే నిబంధనలు, అవసరమైన అనుమతులపై వివరాలు తెలుసుకోవాలని సూచించారు.భవన నిర్మాణ అనుమతి లేకుండా లేదా మంజూరైన అనుమతులు, ఆమోదిత నిర్మాణ ప్రణాళికకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే పనులను నిలిపివేయడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదా కూల్చివేయడంతో పాటు తెలంగాణ మున్సిపల్ చట్టం--2019ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిర్మాణదారులు,భూ యజమానులు ముందుగానే అవసరమైన అనుమతులు పొందిన అనంతరం మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ఆమోదిత నిర్మాణ ప్రణాళికకు అనుగుణంగానే పనులు చేపట్టాలని సూచించారు.అక్రమ నిర్మాణాల వల్ల రహదారి భద్రత,ప్రజా సౌకర్యాలు,పట్టణ ప్రణాళిక, భవిష్యత్ మౌలిక వసతుల అభివృద్ధికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## క్రీడాస్ఫూర్తితో ఆడాలి..ప్రతిభతో గెలవాలి

**విద్యార్థులను తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి..**

**మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతిశ్రీపాల్‌రెడ్డి**

**మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ ప్రారంభం..**







**మరిపెడ, సెప్టెంబర్03 (సూర్యరేఖ)** విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ఆడి ప్రతిభతో విజయాలు సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి అన్నారు.గురువారం మరిపెడలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్ ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమా నికి ప్రగతి శ్రీపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని సూచించారు.క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులు చదువులోనూ మెరుగ్గా రాణించగలరని అన్నారు.విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసే ందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు.క్రీడలు క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం,పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మరిపెడ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఈ. అనంతరావు మాట్లాడుతూ...క్రీడాకారులు క్రమశిక్షణ పాటించాలని సూచించారు.అంపైర్లు సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ జోన్ సెక్రటరీ బి. స్వప్న,స్టాఫ్ సెక్రటరీ,సీనియర్ టీచర్ బయగాని రామ్మోహన్,క్రీడల ఇన్‌చార్జి జె.రాజకుమారి,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్,రమ,రాంబాబు,నరేందర్,శ్రీకాంత్,నర్మదా,రవి,ప్రభు,సునీత,శివ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్ల మొక్కలు నాటండి వాటిని సంరక్షించుకోండి..

**సర్పంచ్ కనకరాజు**




**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)**మండల పరిధిలోని రజక్ పల్లి,గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ కనకరాజు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా గ్రామాన్ని పచ్చదనంతో నింపవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ--నందగోకుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించండి..

**పాదయాత్ర చేసినా..స్పందించని ప్రభుత్వం:**

**గ్రామస్తుల ఆవేదన**




**నిజాంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి 6రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్లుగా రోడ్డు అధ్వానంగా ఉండటంతో నందగోకుల్,నస్కల్ తదితర గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కంకర రోడ్డు పూర్తిగా దెబ్బతిని ఉండటంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా గ్రామాలకు చేరుకోలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. రోడ్డు సౌకర్యం సరిగా లేకపోవడంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని,ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రోడ్డుపై గుంతలు,బురద ఏర్పడి పరిస్థితి మరింత దారుణంగా మారిందని గ్రామస్తులు తెలిపారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి చల్మెడ కమాన్--నందగోకుల్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి,తమ సమస్యను పరిష్కరించాలని నందగోకుల్, నస్కల్ తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నూతనకల్ ప్రాథమిక పాఠశాలకు అడ్వాంటా సీడ్స్ చేయూత..




**మేడ్చల్,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అడ్వాంటా సీడ్స్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో నూతనకల్ ప్రాథమిక పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది.ఇందులో భాగంగా రూ.2,39,540 వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో నీటి శుద్ధి ప్లాంట్,నూతనకల్ నుంచి దాబిల్పూర్ ప్రధాన రహదారి వరకు రూ.4,49,156 వ్యయంతో ఏర్పాటు చేసిన సౌర వీధి దీపాలను గురువారం ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.సీఎస్ఆర్ నిధులతో పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సంస్థ చేస్తున్న కృషిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సద్ది సురేష్‌రెడ్డి,చినోళ్ల భాస్కర్,వేణుగౌడ్,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, విజయభాస్కర్‌రెడ్డి,మాజీ ఎస్ఎంసీ చైర్మన్ దొంగల వెంకటరెడ్డి,మాజీ మండల కోఆప్షన్ సభ్యురాలు రుక్సానా యూనిస్ పాషా,మాజీ సర్పంచ్ కవిత జీవన్,అడ్వాంటా సీఎస్ఆర్ ప్రతినిధి రనితా కాకాని, ప్రొక్యూర్మెంట్ విభాగం ప్రతినిధులు పరమేశ్వర్, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి..







**గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక సైబర్ అవగాహన పోస్టర్ల విడుదల**

**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)** సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"సైబర్ జాగరూకత దివస్"కార్యక్రమంలో భాగంగా గురువారం మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ ఎ.భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...తెలియని లింకులపై క్లిక్ చేయవద్దని,ఓటీపీ,ఏటీఎం పిన్,పాస్‌వర్డ్,బ్యాంకు ఖాతా వివరాలు,వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు వెల్లడించవద్దని విద్యార్థులకు సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజ్‌లు,లింకులు, సోషల్ మీడియా ఖాతాల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు.

**గణేష్ ఉత్సవాలపై ప్రత్యేక దృష్టి..**

రానున్న వినాయక చవితి,గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆన్‌లైన్ విరాళాల పేరుతో జరిగే మోసాలు,నకిలీ లింకులు,ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు,డిజిటల్ చెల్లింపుల మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేశారు. ఉత్సవాల సమయంలో ఆన్‌లైన్ చెల్లింపులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ధృవీకరించని వ్యక్తులు లేదా ఖాతాలకు నగదు పంపవద్దని సూచించారు. అనంతరం సీసీపీఎస్ ఏసీపీ రంగారెడ్డి డిజిటల్ మోసాలు, పెట్టుబడి మోసాలు,ఆన్‌లైన్ మోసాలు తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. "అప్రమత్తతే సైబర్ నేరాలకు అడ్డుకట్ట"అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించడంతో పాటు,తమ కుటుంబ సభ్యులు,స్నేహితులు,పరిచయస్తులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని డీసీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీపీఎస్ ఏసీపీ రంగారెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ శ్రీనివాస్,ఆర్ఈ సంపత్,ఎస్ఐ మధుసూదన్‌తో పాటు సుమారు 300 మంది విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టీజీ,ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు పుట్టినరోజు వేడుకలు..

**ఖో..ఖో టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**







**ఖమ్మం,సెప్టెంబర్03(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్,ఖమ్మం జిల్లా ఖో..ఖో అసోసియేషన్ అధ్యక్షులు టీజీ,ఐడిసి,చైర్మన్ మువ్వా విజయ్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం కల్లూరు మండల కాంగ్రెస్ యువ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్,మట్టూరి జనార్ధన్ ఆధ్వర్యంలో కల్లూరు మినీ స్టేడియం నందు కల్లూరు మండల పరిధి హైస్కూల్లో ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి బాలుర ఖో..ఖో టోర్నమెంట్ ను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో మండల పరిధిలోని ప్రతి హైస్కూల్ నుండి ఒక్క జట్టు టోర్నమెంట్ లో 8జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ కేవలం బాలుర వరకేనని పేర్కొన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ. 10వేలు,రెండో బహుమతి రూ. 7వేలు,మూడో బహుమతి రూ. 5వేలు,నాలుగో బహుమతి రూ. 3వేలు టోర్నమెంట్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు 6వ తేదీన బహుమతి ప్రదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోట్రు అర్జునరావు,వైస్ చైర్మన్,శీలం కోటేశ్వరి,ఎంఇఓ పద్మ,దారా రంగా(కాంగ్రెస్ రంగా)ఆళ్ళకుంట నరసింహారావు,ప్రభాకర్, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,తక్కెళ్ల పాటి ప్రసాద్,పిఈటీ పసుపులేటి వీరారాఘవయ్య,కొండురి కిరణ్,ఏనుగు సత్యంబాబు,యాస శ్రీకాంత్ మరియు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు,పిఈటీలు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ..





**హైదరాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన కార్యాలయంలో అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన కందుల మహేష్ కి రూ. 48,000/-జనగాం జిల్లాకు చెందిన ఆత్మకూరి స్వామికి రూ. 60,000/విలువ గల చెక్కులను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయ సిబ్బంది అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వ్యక్తిగత సహాయకులు భరద్వాజ్,రవీందర్,పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రాజ్,స్టేట్ ఆఫీస్ కోఆర్డినేటర్ లింగం యాదవ్,రాష్ట్ర నాయకులు సుతారపు రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంపద ప్రజలకే దక్కాలి..

**ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల**



**కాప్రా,సెప్టెంబర్03(సూర్యరేఖ)**దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్లకు కాకుండా ప్రజలకే దక్కాలని ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బేగ్,కార్యదర్శి టి.సత్య ప్రసాద్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో జరగనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల గోడపత్రికను ఈసీఐఎల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువతకు ఉపాధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య,ప్రజలకు అందుబాటు వైద్యం,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల్లో యువజన సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం. చంద్రశేఖర్,వి. రాజ్‌కుమార్,జె. కల్పన,కౌశిక్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూజెన్ హైస్కుల్లో భక్తిశ్రద్ధలతో కృష్ణష్టామి వేడుకలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)**గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని తాళ్ళగడ్డ శివబాగ్ ప్రాంతంలో గల న్యూజెన్ హైస్కుల్లో కృష్ణష్టామి పర్వదినంను పురస్కరించుకొని ప్రిన్సిల్ శ్వేతాకాపూరి పర్యవేక్షణలో కృష్ణష్టామి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజిమెట్ అసోసియెషన్(ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు,న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెట్ రవికుమార్ కాపూరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. చిన్న పిల్లలను శ్రీకృష్ణుడు,రాధ వేషధారణ రూపాల్లో అలంకరించి ఆటాపాటలతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా రవి కుమార్ కాపూరి మాట్లాడుతూ...తెలంగాణ పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు మన సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పండుగల ఆధ్యాత్మిక,సాంస్కృతిక విలువలను ప్రతి ఒక్కరూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్వాన్ చౌరస్తాలో బీఆర్ఎస్ భారీ ధర్నా..గర్జించి,సమరభేరి మోగించింది..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ 1000రోజుల పాలనా వైఫల్యకు వ్యతిరేకంగా కార్వాన్ సర్కిల్లో బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి తమ నిరసన గళాన్ని బలంగా వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కార్వాన్ నియోజ వర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,పార్టీ ఇన్చార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ పాల్గొని జనసంద్రంగా మారిన కార్వాన్ డివిజన్ చౌరస్తాలో కాంగ్రెస్ పరభుత్వ ఆరు గ్యారంటీల వైఫల్యంపై,420హామీల అమలులో వైఫల్యంపై, 1000రోజుల కాంగ్రెస్ దగా పాలనపై,ప్రజలకు అందవలసిన సంక్షేమాల కోసమై ప్రజల తరఫున గళమెత్తి ధర్నా విజయవంతం చేసారు. ఈ మహా ధర్నాలో సీనియర్ నాయకులు జిగ్గుయాదవ్,గున్నాల రంగారెడ్డి,కార్వాన్ ప్రధాన కార్యదర్శి దాసరి దుర్గారాజ్,ఉపాధ్యక్షులు జగ్జీవన్, యువ నాయకులు లక్పతి,ప్రేమ్,నామనీ రాజు,చిరు రాజు,రవి,సుధీర్,సాయి కిరణ్ తదితర నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## దిశ్లోక ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్ధలతో కృష్ణష్టామి వేడుకలు..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని దిశ్లోక ఉన్నత పాఠశాలలో కృష్ణష్టామి పర్వదినంను పురస్కరించుకొని వైస్ ప్రిన్సిల్ అమిత్ చరణ్ పర్యవేక్షణలో ఘనంగా కృష్ణష్టామి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల డైరెక్టర్ ,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు,అతిధులుగా పాఠశాల డైరెక్టర్లు తిరుమల్ రావు,బి. అన్వేష్,రత్నేష్ జైస్వాల్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధ వేషధారణల్లో ఆటాపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను ప్రతిబింబి ంచేలా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా నాగేశ్వర్రావు మాట్లాడుతూ...తెలంగాణ పండుగల విశిష్టతను, ఆధ్యాత్మి క, సాంస్కృతిక విలువలను ప్రతి ఒక్కరూ భావితరాలకు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పిల్లల తల్లి,దండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణకు ప్రత్యేక శిబిరం..





**నస్పూర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంగ మల్లయ్యపల్లి వార్డులో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు మొబైల్ ఎక్స్‌రే మిషన్ ఏర్పాటు చేసి 135మందికి పరీక్షలు నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్,ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్,స్థానిక కార్పొరేటర్ సుధాకర్,నస్పూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి వెంకటేష్ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ...తెమడతో కూడిన దగ్గు,తెమడలో రక్తం,జ్వరం, రాత్రిపూట చెమటలు, ఆకలి మందగించడం,బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సకాలంలో గుర్తిస్తే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చున్నారు.జిల్లాలో మూడు మొబైల్ ఎక్స్‌రే మిషన్ల ద్వారా మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు, మందులు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ప్రతి క్షయ వ్యాధిగ్రస్తుడికి చికిత్స కాలం పూర్తయ్యే వరకు నెలకు రూ.1,000చొప్పున పోషక భత్యం అందిస్తున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో బాధితులకు పోషకాహార కిట్లు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి కోఆర్డినేటర్ సురేందర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ఆరోగ్య కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతే లక్ష్యం..అభివృద్ధే ఆశయం

ఎలిమంచిలి తండా సర్పంచ్ బానోత్ బద్రునాయక్

రహదారి వెంబడి పిచ్చిమొక్కలు,చెట్ల కొమ్మల తొలగింపు..


ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతరం పారిశుధ్య పనులు..




**మరిపెడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)** శుభ్రతే లక్ష్యం..అభివృద్ధే ఆశయంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్ బానోత్ బద్రునాయక్ తెలిపారు. గురువారం ఆయన మరిపెడ మండలం ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రహదారి వెంబడి పెరిగిన పిచ్చిమొక్కలు, పొదలు,చెట్ల కొమ్మలను డోసర్ సహాయంతో తొలగించి రహదారిని శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ బద్రునాయక్ మాట్లాడుతూ...గ్రామ పరిశుభ్రత,పారిశుధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.వర్షాకాలంలో పిచ్చిమొక్కలు,పొదలు వేగంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రహదారికి ఇరువైపులా పెరిగిన పొదలు,చెట్ల కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో వాహనదారులు,పాదచారులకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పిచ్చిమొక్కలు తొలగించడంతో రహదారి వెడల్పుగా కనిపించడంతో పాటు వాహనాల రాకపోకలకు మార్గం సుగమఉంటుందని తెలిపారు.గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను కూడా దశలవారీగా శుభ్రం చేస్తామని తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ రహదారులపై చెత్తాచెదారం వేయకుండా గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె జానపదానికి పట్టం..
# ఆటపాట ఆడిషన్స్‌లో కళాకారుల హోరు




జిల్లా కళాకారులతో సందడిగా డీడీ యాదగిరి 'ఆట పాట'సీజన్--4

**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)** పల్లె మట్టి పరిమళం..జానపద గీతాల మాధుర్యం.. కళాకారుల గాత్రం..ప్రేక్షకుల కరతాళధ్వనులతో శాంకరి గార్డెన్స్ వేదికగా జానపద సంబరం అంబరాన్నంటింది.గ్రామీణ ప్రాంతాల్లో మరుగునపడుతున్న అసలైన పల్లె పాటలకు వేదిక కల్పిస్తూ డీడీ యాదగిరి టీవీ ఛానల్ నిర్వహిస్తున్న 'ఆట పాట' సీజన్--4పల్లె జానపదాల ఆడిషన్స్ ఉత్సాహభరితంగా సాగాయి.మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 30మంది గాయని,గాయకులు గురువారం నిర్వహించిన ఆడిషన్స్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఒక్కొక్కరు తమదైన శైలిలో పల్లె జానపదాలను ఆలపిస్తూ శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.పల్లె జీవితాన్ని,ప్రజల సంస్కృతిని,మట్టితో ముడిపడిన అనుభూతులను ప్రతిబింబించే జానపద గీతాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన కళాకారులను వెలుగులోకి తీసుకురావడంతో పాటు,పల్లె నుంచి పుట్టుకొచ్చిన అసలైన జానపద గీతాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో 'ఆట పాట'కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సెలెక్షన్ కమిటీ సభ్యులు ఉప్పులేటి నరేష్,గడ్డం రమేష్ తెలిపారు. కళాకారులు ఉన్న ప్రాంతాల్లోనే ఆడిషన్స్ నిర్వహించడం ద్వారా ప్రతిభను గుర్తించి వారికి సరైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సీనియర్ కళాకారిణి బండ శాంకరిన్యాయ నిర్ణేతగా వ్యవహరించగా,యాంకర్ నాగలక్ష్మి కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా నడిపించారు.కళాకారుల గాత్రానికి డోలక్ హరీష్ డోలక్‌తో,స్వామి డప్పుతో సంగీత సహకారం అందించారు.డీడీ యాదగిరి ఛానల్ అధికారులు,కెమెరా యూనిట్ సభ్యులు పాల్గొని ఆడిషన్స్‌ను చిత్రీకరించారు.పల్లె పదాలకు ప్రాణం పోసిన కళాకారుల గానంతో శాంకరి గార్డెన్స్ ప్రాంగణం మార్మోగగా,జానపద కళకు మరింత ఆదరణ లభించాలనే ఆకాంక్ష ఈ ఆడిషన్స్ ద్వారా వ్యక్తమైంది.

# జేబీసీసీఐ--12
# ఏర్పాటు కోసం కేంద్రానికి లేఖ

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు



**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** బొగ్గు పరిశ్రమలో పన్నెండో సంయుక్త ద్వైపాక్షిక కమిటీ ఏర్పాటు కోసం కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖకు లేఖ రాయనున్నట్లు కోల్ ఇండియా యాజమాన్యం హామీ ఇచ్చిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు తెలిపారు.గురువారం కోల్‌కతాలో కోల్ ఇండియా యాజమాన్యం,నాలుగు ప్రధాన కార్మిక సంఘాలతో జరిగిన ఉన్నతస్థాయి సంయుక్త సంప్రదింపుల సమావేశంలో ఈ మేరకు ఈ హామీ లభించిందన్నారు.ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. .యాజమాన్యం హామీ నేపథ్యంలో ఈ నెల12న రాంచీలో జరగాల్సిన నాలుగు కార్మిక సంఘాల సంయుక్త సమావేశాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.పన్నెండో సంయుక్త ద్వైపాక్షిక కమిటీ ఏర్పాటులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ జూలై ఒకటిన డిమాండ్ దినోత్సవం,ఆగస్టు పదిన అన్ని మహా నిర్వహణ కార్యాలయాల ఎదుట పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు తెలిపారు.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అనుమతి లభించిన అనంతరం అధికారిక వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటు ప్రక్రియ ముందుకు సాగుతుందని వివరించారు.వేతన ఒప్పంద కమిటీతో పాటు పారిశ్రామిక సంబంధాలు,కార్మికుల సమస్యలపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఐఎన్‌టీయూసీని సంయుక్త ద్వైపాక్షిక కమిటీ,కార్మిక చట్టాల ప్రక్రియలో చేర్చాలని ఏఐటీయూసీ,హెచ్ఎంఎస్,సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.ఐఎన్‌టీయూసీని ఈ ప్రక్రియ నుంచి మినహాయించడం సమంజసం కాదని స్పష్టం చేశారు.దీనిపై ఐఎన్‌టీయూసీకి సంబంధించిన న్యాయస్థాన కేసు నిర్ణయాన్ని సమీక్షించిన అనంతరం తదుపరి నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు.అలాగే పారిశ్రామిక సంబంధాల చట్టం--2020 నిబంధనలు,కోల్ ఇండియాలో వాటి అమలు తీరుపై సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిపారు.కార్మిక చట్టాల్లోని వివిధ నిబంధనలు, వాటి అమలుతో కార్మికులపై పడే ప్రభావం, ఎదురయ్యే సమస్యలపై కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సంయుక్త ద్వైపాక్షిక కమిటీ ఏర్పాటైన అనంతరం పారిశ్రామిక సంబంధాలు,కార్మిక రంగానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను చర్చిస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు.ఈ సమావేశానికి కోల్ ఇండియా యాజమాన్యం తరపున చైర్మన్ బి.సాయిరామ్,మానవ వనరుల శాఖ డైరెక్టర్, వ్యాపార అభివృద్ధి శాఖ డైరెక్టర్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ముఖేష్ చౌదరి హాజరయ్యారు.కార్మిక సంఘాల తరపున బీఎంఎస్ నుంచి కె.లక్ష్మారెడ్డి,హెచ్ఎంఎస్ నుంచి హర్భజన్ సింగ్ సిధు,ఏఐటీయూసీ నుంచి రామేంద్రకుమార్, సీఐటీయూ నుంచి డి.డి.రామానందన్ పాల్గొన్నారు.

## హోమియో వైద్య విధానంపై ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థుల అధ్యయనం..



**రామంతాపూర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, సోమాజిగూడకు చెందిన ఎంఎస్సీ నర్సింగ్ విద్యార్థులు స్టడీ టూర్‌లో భాగంగా గురువారం రామంతాపూర్‌లోని జేఎస్‌పీఎస్‌జీహెచ్ఎంసీని సందర్శించారు.ఈ సందర్భంగా హోమియోపతి వైద్య విధానం,దాని ప్రాధాన్యత,చికిత్సా విధానాలపై విద్యార్థులు అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...ప్రతి వైద్య విధానానికి కొన్ని పరిమితులు,ప్రయోజనాలు ఉంటాయని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా అన్ని వైద్య విధానాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.హోమియోపతి వైద్య విధానం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.లింగరాజు,హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.విజయ,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.పార్థసారథి,వైద్యాధికారులు నోమ్యా, గీత,లలిత, నర్సింగ్ అధికారులు శ్రీలక్ష్మి, సునీత,ఆదిలక్ష్మి,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య..




జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**మందమర్రి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రభుత్వ పథకాల అమలు,గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు.గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామపంచాయతీ పరిధిలో వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు.గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి,ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి,అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మజతో కలిసి విద్యార్థులకు 30సైకిళ్లను పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యా వాతావరణం,నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ సైకిళ్లను అందించి సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్,మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి ప్లాంట్‌లో పురుగుల కలకలం.






**డబ్బులు వసూలుకేనా..ప్రజల ఆరోగ్యం పట్టదా.?**

**ప్రజల దాహం తీర్చాల్సిన ప్లాంట్‌లోనే పురుగులు..**

**రూ.5 క్యాన్ నీటి విషయంలోనూ వినియోగదారులకు ఇబ్బందులు.!**

**నార్సింగిలో తాగునీటి నాణ్యతపై తీవ్ర ఆందోళన..**

**పాపన్నపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలోని తాగునీటి వాటర్ ప్లాంట్‌లో పురుగులు కనిపించడంతో గ్రామంలో కలకలం రేగింది.ప్రజలకు స్వచ్ఛమైన,సురక్షితమైన తాగునీరు అందించాల్సిన ప్లాంట్‌లోనే నీటిలో పురుగులు కనిపించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి విషయంలో ఇలాంటి పరిస్థితి ఎలా ఏర్పడిందని ప్రశ్నిస్తున్నారు.ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌లో నీటిని శుద్ధి చేసి అందించాల్సి ఉండగా,నీటిలో పురుగులు కనిపించడం ప్లాంట్ నిర్వహణపై పలు అనుమానాలకు తావిస్తోంది.నీటి శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా.? ఫిల్టర్లు,ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారా.?ప్లాంట్‌లో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**డబ్బులు వసూలు చేస్తున్నప్పుడు నాణ్యత ఏదీ.?.**

నీటిని పొందేందుకు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నప్పుడు,అందుకు తగ్గట్టుగా నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై లేదా.? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశంలో నిర్లక్ష్యం జరిగితే దాని ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రూ.5 క్యాన్ విషయంలోనూ ఇబ్బందులే.!**

ఇదిలా ఉండగా రూ.5 క్యాన్ నీటి విషయంలోనూ వినియోగదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. తక్కువ ధరకు తాగునీరు అందించాల్సిన చోట క్యాన్‌ల సరఫరా,చెల్లింపులు,నీటి నాణ్యత విషయంలో ప్రజలకు స్పష్టత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకవైపు నీటిలో పురుగులు కనిపించడం..మరోవైపు రూ.5 క్యాన్ విషయంలో ఇబ్బందులు ఎదురవడం..వాటర్ ప్లాంట్ నిర్వహణ తీరుపై స్థానికుల్లో చర్చకు దారితీసింది. ప్రజలకు అందుతున్న నీరు తాగేందుకు పూర్తిగా సురక్షితమేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అధికారులు స్పందించాలి..**

ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నార్సింగి వాటర్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్లాంట్‌లోని ట్యాంకులు,ఫిల్టర్లు,నీటి శుద్ధి వ్యవస్థను పూర్తిగా తనిఖీ చేయడంతో పాటు నీటి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో నాణ్యత పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు.నీటిలో పురుగులు కనిపించడానికి గల కారణాలను గుర్తించి,ప్లాంట్‌లో పరిశుభ్రత లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిచేయాలని గ్రామస్తులు అంటున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న తాగునీటి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వకూడదని స్పష్టం చేస్తున్నారు.ప్రజల నుంచి వసూలు చేస్తున్న ప్రతి రూపాయికి తగినట్టుగా నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. రూ.5 క్యాన్ నీటి సరఫరాపైనా స్పష్టత ఇవ్వాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని అందించాలని కోరుతున్నారు.నార్సింగి వాటర్ ప్లాంట్‌లో నెలకొన్న పరిస్థితిపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, అసలు కారణాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సీఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్‌సీలో హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణ..



**కాప్రా,సెప్టెంబర్03(సూర్యరేఖ)**సీఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్‌సీ ,హైదరాబాద్‌లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి కమాండెంట్ శంకరరావు బైరెడ్డి,డిప్యూటీ కమాండెంట్,జై శంకర్ సింగ్‌తో పాటు పలువురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది హాజరయ్యారు. హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన శిక్షకులు పి.ప్రభాకర్,జిల్లా వాలంటీర్,ఎస్.దుర్గాకుమార్, సెంటర్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా సిబ్బందికి ధ్యానం,ఒత్తిడి నిర్వహణ, మానసిక ప్రశాంతత,సానుకూల జీవనశైలికి సంబంధించిన వివిధ పద్ధతులపై అవగాహన కల్పించారు.సీఐఎస్ఎఫ్ సిబ్బందిలో మానసిక ప్రశాంతత,ఒత్తిడి రహిత జీవనం,అంతర్గత సమతుల్యత,సమగ్ర శ్రేయస్సును పెంపొందించడమే శిబిరం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని,హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యానం ద్వారా మానసిక,భావోద్వేగ సమతుల్యతను కాపాడుకునే పలు విలువైన పద్ధతులను నేర్చుకున్నారు.

## పూడూరులో బిఆర్ఎస్ ధర్నా..






**మేడ్చల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు గురువారం పూడూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు.బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్--కిష్టాపూర్ డివిజన్ పూడూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు,కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.రైతులకు వ్యవసాయానికి అవసరమైన మందులను సకాలంలో,సరిపడా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి పూడూర్ సొసైటీ వరకు ర్యాలీ నిర్వహించి,అక్కడ ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు అవసరమైన వ్యవసాయ మందులు,ఎరువులు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరారు.రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 22-ఏను రద్దు చేయాలని బీఆర్ఎస్ నిరసన..

స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నేతలు



**మేడ్చల్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జీఓ 22-ఏను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ...జీఓ 22-ఏ కారణంగా రైతులు,సామాన్య ప్రజలు తమ భూములకు సంబంధించిన హక్కులు,లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీఓ22-ఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భూముల విషయంలో ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిబంధనలను తొలగించి,భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.జీఓ 22-ఏ రద్దు కోసం అవసరమైతే మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘ

టి.ఆర్.వి.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్



**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)**కార్మికులకు నిరంతరం అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టి.ఆర్.వి.కె.ఎస్) మాత్రమేనని రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ అన్నారు. గురువారం మంచిర్యాలలోని ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్మికుల సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని ప్రభుత్వం యాజమాన్యంతోను చర్చలు జరుపుతూ కార్మికులకు రావాల్సిన హక్కులను సంక్షేమ ఫలాలను పదోన్నతులను సాధించేందుకు టి.ఆర్.వి.కె.ఎస్ కృషి చేస్తున్నదని అన్నారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి సమస్యను తమ సమస్యల భావించి అవసరమైన సందర్భంలో చర్చల ద్వారా లేదా పోరాటం ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు.మంచిర్యాల ప్రాంతంలో కార్మికులు సంఘటితంగా ఉండి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 327 యూనియన్ నుంచి దాదాపు 20మంది టి.ఆర్.వి.కె.ఎస్ లో చేరగా వారిని సంఘములోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం వ్యవస్థాపకుడు,గౌరవ అధ్యక్షుడు కోడూరు ప్రకాష్ గౌడ్,రాష్ట్ర అదనపు కార్యదర్శి పూదరి గోపాల్ రావు,టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షుడు ఎండి అజీజ్,కంపెనీ కార్యదర్శి బండారి ప్రభాకర్,మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొంక శ్రీనివాస్,కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అశోక్ రావు,కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ చంద్రగిరి లక్ష్మణ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముస్కే నరసయ్య,మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సి.హెచ్ విజయానంద్, జిల్లా కోశాధికారి సుధాకర్,మంచిర్యాల డివిజన్ అధ్యక్షులు దామోదర్ రాజ్,జిల్లా సెక్రెటరీ వినోద్, మంచిర్యాల డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్,కోశాధికారి కృష్ణ,బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు తిరుపతి,కార్యదర్శి తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి,కోశాధికారి అనిల్ ఇతర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## జియాగూడ జోషి వాడి కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ ల్లో అట్టహాసంగా కృష్ణష్టామి వేడుకలు..






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధి యందలి జోషివాడి ప్రాంతంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యందు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ ఆఫ్ గ్రూప్ ప్రసిడెంట్ జైపాల్ రెడ్డి సూచనల మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పర్యవేక్షణలో కృష్ణష్టామి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంబించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనల్లో శ్రీకృష్ణుడు ,రాధాదేవి వేషధారణలో చిన్నారులు అలరించారు.చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు,నృత్యాలు, భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని శ్రీకృష్ణుడి బాల్యలీలలను ప్రదర్శించారు.ఈ వేడుకలతొ పాఠశాల ఆవరణం పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..

అంజయ్యనగర్,గచ్చిబౌలి ఇందిరానగర్ సమస్యలపై కమిషనర్‌కు రవికుమార్ యాదవ్ వినతి



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ):** అంజయ్యనగర్ డివిజన్,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ కోరారు.ఈ మేరకు సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీజనను కలిసి ప్రజా ప్రయోజనార్ధం పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల జరిగిన హైడ్రా కూల్చివేతల కారణంగా భవనం,బాత్రూంలు దెబ్బతిన్నాయని,వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని రవికుమార్ యాదవ్ కోరారు.అలాగే అంజయ్యనగర్,ఇందిరానగర్ స్మశానవాటికల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు ప్రధాన రహదారిని దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నందున ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని కోరారు.ఖాళీ స్థలాలు కబ్జాకు గురికాకుండా వాటిలో అంగన్వాడీ కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం సమయంలో ప్రజలకు,భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి మరమ్మతులు చేయాలని కోరారు.రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నందున రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు.కాలనీలలో పనికిరాకుండా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని,వీధిలైట్లు లేని ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.రోడ్లపై చెత్తాచెదారం,మురుగునీరు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలపై కమిషనర్ శ్రీజన సానుకూలంగా స్పందిస్తూ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,కార్యదర్శి మణిభూషణ్,మాణిక్ రావు,డివిజన్ అధ్యక్షులు రవినాయక్, జితేందర్,జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు విజయేందర్,సీనియర్ నాయకులు గణేష్,సంజీవ్,వెంకటేష్,ఆమని, సహదేవ్,ధనరాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గానగర్‌లో రూ.7.50 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..





ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనకు చర్యలు..

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్‌లో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు వర్షాకాలంలో రహదారులపై నీరు నిల్వ ఉండకుండా,ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేలా రూ.7.50లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. దుర్గానగర్‌లోని శ్రీనివాస ఆసుపత్రి సమీపంలో చేపట్టిన ఈ పనులు పూర్తయితే స్థానిక కాలనీవాసులకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని నాయకులు తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని,కాలనీల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. రహదారులు,కాలువలు,వీధి దీపాలు,తాగునీటి సదుపాయాల వంటి అంశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దుర్గానగర్‌తో పాటు డివిజన్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని,ప్రజల సహకారంతో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని నాయకులు వెల్లడించారు.అభివృద్ధే తమ లక్ష్యమని,సేవే తమ ధ్యేయమని పేర్కొంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనుంజయ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ప్రేమ్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మారెడ్డి,ఆంజనేయులు గౌడ్,బండారి యాదగిరి,భాస్కర్ రెడ్డి,వెంకటేష్,ప్రసాద్,రాజు,శ్రావణ్,ఈశ్వర్ పంతులు,శ్రీపాల్ రెడ్డి,ఫయాం భాయ్‌తో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘ

టి.ఆర్.వి.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్



**మంచిర్యాల,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కార్మికులకు నిరంతరం అండగా ఉంటూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టి.ఆర్.వి.కె.ఎస్) మాత్రమేనని రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ అన్నారు. గురువారం మంచిర్యాలలోని ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కార్మికుల సంక్షేమం హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని ప్రభుత్వం యాజమాన్యంతోను చర్చలు జరుపుతూ కార్మికులకు రావాల్సిన హక్కులను సంక్షేమ ఫలాలను పదోన్నతులను సాధించేందుకు టి.ఆర్.వి.కె.ఎస్ కృషి చేస్తున్నదని అన్నారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడికి సమస్యను తమ సమస్యల భావించి అవసరమైన సందర్భంలో చర్చల ద్వారా లేదా పోరాటం ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు.మంచిర్యాల ప్రాంతంలో కార్మికులు సంఘటితంగా ఉండి సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 327 యూనియన్ నుంచి దాదాపు 20మంది టి.ఆర్.వి.కె.ఎస్ లో చేరగా వారిని సంఘములోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం వ్యవస్థాపకుడు,గౌరవ అధ్యక్షుడు కోడూరు ప్రకాష్ గౌడ్,రాష్ట్ర అదనపు కార్యదర్శి పూదరి గోపాల్ రావు,టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీ అధ్యక్షుడు ఎండి అజీజ్,కంపెనీ కార్యదర్శి బండారి ప్రభాకర్,మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొంక శ్రీనివాస్,కంపెనీ వైస్ ప్రెసిడెంట్ అశోక్ రావు,కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ చంద్రగిరి లక్ష్మణ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముస్కే నరసయ్య,మంచిర్యాల జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు సి.హెచ్ విజయానంద్, జిల్లా కోశాధికారి సుధాకర్,మంచిర్యాల డివిజన్ అధ్యక్షులు దామోదర్ రాజ్,జిల్లా సెక్రెటరీ వినోద్, మంచిర్యాల డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్,కోశాధికారి కృష్ణ,బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు తిరుపతి,కార్యదర్శి తిరుపతి,వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి,కోశాధికారి అనిల్ ఇతర జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# ల్యాప్టాప్ల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు..

**చోరీ సొత్తు కొనుగోలుదారుడి అరెస్ట్..రూ.7.6లక్షల విలువైన 19ల్యాప్టాప్లు స్వాధీనం..**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస ల్యాప్టాప్ల చోరీలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడితో పాటు చోరీ సొత్తును కొనుగోలు చేస్తున్న రిసీవర్ను నారాయణగూడ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు.విద్యార్థి వి.సురేష్ తన హెచ్పీ ల్యాప్టాప్ను ఉంచి భోజనానికి వెళ్లి తిరిగి వచ్చి చూసేసరికి ల్యాప్టాప్ కనిపించకపోవడంతో ఆగస్టు 17న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఖైరతాబాద్ జోన్ పరిధిలోని నారాయణగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...హైదరాబాద్,సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలో నమోదు అయిన 16కేసులకు సంబంధించి మొత్తం 19ల్యాప్టాప్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేఎంఐటీ కాలేజ్,తెలుగు అకాడమీ పరిసర ప్రాంతాల్లోని అధ్యయన కేంద్రాలలో రెండు రోజుల వ్యవధిలోనే ఈ నిందితులు ల్యాప్టాప్ల చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.నిందితుల వివరాలు వెల్లడిస్తూ..ఏ1గా ప్రధాన నిందితుడు సంగిశెట్టి వినీత్ (29),నివాసం న్యూఅశోక్ నగర్,పారసీగుట్ట,వారిసిగూడ, సికింద్రాబాద్. ఏ1గా కొనుగోలుదారుడు వేమునూరి శ్రీనివాస్(29),వృత్తి కంప్యూటర్ సేల్స్,సర్వీస్,నివాసం బొద్దనగర్,వారిసిగూడ, స్వస్థలం మేదరిపేట, మంచిర్యాల జిల్లాగా గుర్తించారు.వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ: రూ. 7.6లక్షలు.డెల్ ల్యాప్టాప్లు 7,హెచ్పీ ల్యాప్టాప్లు 6,లెనోవో ల్యాప్టాప్లు 3,ఏసర్ ల్యాప్టాప్లు 2,ఆసుస్ ల్యాప్టాప్ 1కలిపి 19ల్యాప్టాప్ లను స్వాధీనం చేసుకొన్నారు.ప్రధాన నిందితుడు వినీత్ స్టడీ హాళ్లలో విద్యార్థులు భోజనం,విరామ సమయాల్లో తమ ల్యాప్టాప్లను పర్యవేక్షణ లేకుండా వదిలివెళ్లే సమయాన్ని చూసి దొంగతనాలకు పాల్పడేవాడు.గడిచిన నెల రోజుల్లోనే హైదరాబాద్, మల్కాజిగిరి,సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలోని సైఫాబాద్,మలక్పేట్,నారాయణగూడ,అబిడ్స్,ఎస్ఆర్ నగర్,నల్లకుంట, చైతన్యపురి, కుషాయిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్,అల్వాల్,కూకట్పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడి,ఆ ల్యాప్టాప్లను సాంకేతిక పరిజ్ఞానం ఉన్న రిసీవర్ శ్రీనివాస్కు విక్రయించేవాడు.ఖైరతాబాద్ జోన్ డీసీపీ శ్రీమతి కె. శిల్పవల్లి మార్గదర్శకత్వంలో,సుల్తాన్బజార్ ఏసీపీ పర్యవేక్షణలో నారాయణ గూడ ఇన్ స్పెక్టర్ ఎం.సాయిదేశ్వర్,డిఐ బి.అభిలాష్,డిఎస్ఐ సీహెచ్. నాగరాజు మరియు క్రైమ్ సిబ్బంది సీసీటీవీ ఫుటేజ్,సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని పారసీగుట్ట వద్ద అదుపులోకి తీసుకున్నారు.సాంకేతిక ఆధారాలతో నిందితులను సమర్థవంతంగా పట్టుకున్న నారాయణగూడ క్రైమ్ టీమ్ను డీసీపీ ఖైరతాబాద్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు

## గోపికా వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు..



**బెల్లంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ప్రతి ఏటా జన్మాష్టమి వేడుకలను నియోజకవర్గ ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటారు .వేడుకల సందర్భంగా ఉదయమే భక్తులు దేవాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు .శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన చిన్నారులు మాన్విత,మహాశ్రీ, ఐనిక గోపికా వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. సంప్రదాయబద్ధంగా అలంకరించిన చిన్నారులు గోపికల వేషంలో ఎంతో అందంగా కనిపించారు. వారి వేషధారణ,అలంకరణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారులను చూసిన భక్తులు, స్థానికులు ముచ్చటపడుతూ అభినందించారు. కావాలంటే దీనిని మరింత ఆకట్టుకునే హెడ్డింగ్తో చిన్న వార్తగా లేదా ఫొటో క్యాప్షన్తో సహా పత్రికలో ప్రచురించే విధంగా కూడా తయారు చేయగలను.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన..

**దుర్గానగర్ చౌరస్తాలో ధర్నా..**

**పెద్దఎత్తున తరలిరావాలని గుమ్మడి కుమార్ పిలుపు**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచనలతో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చోటుచేసుకున్న వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ధర్నాలో మైలార్దేవ్పల్లి,కాటేదాన్ డివిజన్లకు చెందిన మహిళలు,వృద్ధులు,దివ్యాంగులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు ,బీఆర్ఎస్ పార్టీ అభిమానులు,కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొనాలని గుమ్మడి కుమార్ కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దుర్గానగర్ చౌరస్తాలో సెప్టెంబర్ 4న ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.మైలార్దేవ్పల్లి,కాటేదాన్ డివిజన్ల నుంచి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుమ్మడి కుమార్ విజ్ఞప్తి చేశారు.

## 24గంటల విద్యుత్తు ఇవ్వాలని బీఆర్ఎస్



**దామరగిద్ద,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** దామరగిద్ద మండలంలో కరెంట్ కోతలు రైతుల ఉసురుపోసుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంనికి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని బీఆర్ఎస్ మండలం అధ్యక్షులు సుభాష్ మండలం బీఆర్ఎస్ నాయకులు వాపోయారు.రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఏఈకి వినతి పత్రం అందజేశారు.రైతుల పంటలు ఏండిపోతుంటే ప్రభుత్వం మీనమేషాలు లెక్కింస్తున్నదని మండిపడ్డారు.మోటార్లు పనిచేయడం లేదని రైతులు స్వష్టం చేశారు.దామరగిద్ద మండలం మూడు విడుతలుగా 15గంటలు త్రిపెజ్ కరంట్ ఉంటుంది ఏ సమయంలో కరెంట్ ఉండదనే విషయం పై డిస్కమ్ లు అధికారికంగా ప్రకటనలు చేయాలి కానీ అవి గుట్టుగా ఆదేశాలు ఇచ్చి,అమలు చేస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.బోర్లలో నీళ్లున రైతులు ఆటోమీటిక్ స్టాటర్లు బిగించి త్రిఫేజ్ కరెంట్ వచ్చినపుడే మోటార్లు పనిచేసేలా ఏర్పాటు చేసుకుంటమన్నారు.

## గణేష్ ఉత్సవాల నేపథ్యంలో జోనల్ స్థాయి సమన్వయ సమావేశం..

**ఉత్సవాలను శాంతియుతంగా,సురక్షితంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వహించుకొందాం..**




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రానున్న గణేష్ చతుర్థి ఉత్సవాలు,విగ్రహ నిమజ్జన ఊరేగింపుల నేపథ్యంలో సికింద్రాబాద్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ ఫంక్షనల్ హాల్లో జోనల్ స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం డీసీపీ రక్షిత కె.మూర్తి,సికింద్రాబాద్ జోన్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఉత్సవాలను శాంతియుతంగా,సురక్షితంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా నిర్వహించేందుకు పోలీస్,జీహెచ్ ఎంసీ, విద్యుత్,జలమండలి,రోడ్డు భద్రత,అగ్నిమాపక శాఖ,108అత్యవసర వైద్య సేవల శాఖల మధ్య సమన్వయంతో చర్చించారు.ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ...పౌర సౌకర్యాలు,నిరంతర విద్యుత్ సరఫరా, బారికేడింగ్,రహదారి మరమ్మతులు,పారిశుద్ధ్యం,అగ్నిమాపక భద్రత, అత్యవసర వైద్య సదుపాయాలు,ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లపై ప్రధానంగా చర్చ జరిగింది.ప్రధాన నిమజ్జన మార్గాల్లో వాహనాలు,విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేలాడుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని మున్సిపల్,హార్టికల్చర్ విభాగాన్ని,తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేసి భద్రపరచాలని విద్యుత్ శాఖను డీసీపీ ఆదేశించారు.అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేస్తామని హామీ ఇచ్చాయి.ఉత్సవ నిర్వాహకులు,ప్రజలు పోలీసు,సంబంధిత ప్రభుత్వ శాఖలకు సహకరించి గణేష్ ఉత్సవాలు,నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా,సురక్షితంగా,విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## యూరో కిడ్స్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు..

**కృష్ణుడు,రాధ,యశోద వేషధారణలో అలరించిన చిన్నారులు**



**బోయిన్పల్లి,సెప్టెంబర్03 (సూర్యరేఖ)** ఓల్డ్ బోయిన్పల్లిలోని యూరో కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారులు తమ తల్లిదండ్రులతో కలిసి వేడుకలకు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు .శ్రీకృష్ణుడు,యశోదాదేవి, రాధాదేవి తదితరుల వేషధారణలో చిన్నారులు మురిపించారు.సంప్రదాయ దుస్తుల్లో చిన్నారుల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పూజా కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులకు చిన్ననాటి నుంచే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని చిన్నారులను అభినందించారు. చిన్నారుల కృష్ణ,రాధ,యశోద వేషధారణలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.భక్తి, ఆనందోత్సాహాల నడుమ జన్మాష్టమి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.


## శ్రీరామ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆవిర్భావం..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని సాగర్ వీధిలో నూతనంగా శ్రీరామ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఏర్పాటు చేశారు.సాగర్ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకులు కోడూరి శ్రీధర్ సాగర్ పాల్గొని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం నూతన కమిటీని ప్రకటించారు.సంఘం నూతన అధ్యక్షుడిగా కూతురు బాబూరావు సాగర్,ప్రధాన కార్యదర్శిగా గోపీ సాగర్,కమిటీ సభ్యులుగా విట్టల్ రావు,సుభాష్,ఎం.యాదేశ్వర్, లక్ష్మీనారాయణ,ఎం.శ్రీధర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం గావించి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కోడూరి శ్రీధర్ సాగర్ మాట్లాడుతూ...కార్మికుల శ్రమతోనే రాష్ట్రాభివృద్ధి పునాదులు నిర్మితమవుతాయని,అందువల్ల కార్మికుల సంక్షేమం,సామాజిక భద్రత, ఆరోగ్య రక్షణ, నైపుణ్యాభివృద్ధి ముఖ్యమని పేర్కొన్నారు.కార్మికకుల సమస్యల పరిష్కరానికి అన్నివిధాలుగా ముందుంటానని అన్నారు.

## రాజేంద్రనగర్లో ఉద్యోగుల ఐక్య నిరసన..

**ఉద్యోగ భద్రత,హక్కుల పరిరక్షణకు సమిష్టి పోరాటం..**




**రాజేంద్రనగర్,సెప్టెంబర్03(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ పరిధిలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఓపీఎస్,సీపీఎస్ ఉద్యోగులు,బోధనేతర సిబ్బంది,కాంట్రాక్ట్,పొరుగు సేవల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఉద్యోగుల హక్కులు,ఉద్యోగ భద్రత,భవిష్యత్ ప్రయోజనాల సాధన కోసం ఉద్యోగులు ఐక్యంగా నిలిచి తమ సంఘీభావాన్ని చాటారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఉద్యోగుల హక్కులను పరిరక్షించడంతో పాటు ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్,పొరుగు సేవల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి భవిష్యత్కు భరోసా కల్పించాలని కోరారు.అర్హత,అనుభవం ఆధారంగా ఉద్యోగులకు తగిన అవకాశాలు కల్పించాలని,ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బోధనేతర సిబ్బంది సంఘం అధ్యక్షులు పొత్తురాజు యాదయ్య,ఉపాధ్యక్షులు కుమార్,కార్యవర్గ సభ్యురాలు దీపారాణి,సంయుక్త కార్యదర్శి అనిల్ రెడ్డితో పాటు విజయ్,హరికృష్ణ,శ్రీహర్ష, భావిత,హరిత,ఉదయ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని,హక్కుల సాధన కోసం సమిష్టి పోరాటాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూ న్యాయమైన డిమాండ్ల సాధన వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

## దామరగిద్ద తండాలో వీఓ భవన నిర్మాణానికి భూమిపూజ భవన నిర్మాణంతో గ్రామీణ మహిళలకు మరింత మెరుగైన సేవలు



**దామరగిద్ద,సెప్టెంబర్ 3(సూర్యరేఖ):** దామరగిద్ద మండలంలోని దామరగిద్ద తండాలో వీఓ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.దామరగిద్ద తండా సర్పంచ్,దామరగిద్ద మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు విస్లావత్ శరణ్య నాయక్ కొబ్బరికాయ కొట్టి భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ భవన నిర్మాణంతో మహిళా సంఘాలకు ,గ్రామంలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయని నాయకులు తెలిపారు.గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాల నిర్వహణకు వీఓ భవనం ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.ఆనంద్,మాజీ అధ్యక్షులు బాల్ రెడ్డి,దామరగిద్ద సర్పంచ్ కన్నిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాజా మియా,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.వెంకటప్ప,తండా నాయకులు గోపాల్ నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదర్‌గూడ డివిజన్‌లో ఎన్నికల అధికారి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి పర్యటన..

ఓటరు కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్03 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్‌గూడ డివిజన్‌లో గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి,రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి పర్యటించి ఓటరు కేంద్రాలను పరిశీలించారు.ఓటరు నమోదు ప్రక్రియలో పేర్లలో తప్పులు ఉన్నవారు,ఓటరు వివరాలను అనుసంధానం చేసుకోని వారికి అధికారులు నోటీసులు జారీ చేయడంతో వారు సంబంధిత ధ్రువపత్రాలను ఓటరు కేంద్రాల్లో సమర్పించి ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది.ఈ ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతున్నదనే అంశాన్ని సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు .నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ధ్రువపత్రాలను సమర్పిస్తున్నారు, వాటిని సిబ్బంది ఏ విధంగా పరిశీలించి నమోదు చేస్తున్నారు,సంబంధిత వివరాలను ఏ విధంగా భద్రపరుస్తున్నారనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితాలో పేర్లు,వివరాలకు సంబంధించి అభ్యంతరాలు ఉన్న ప్రతి ఓటరుకు నోటీసులు అందజేసి,వారు సరైన ధ్రువపత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అదే సమయంలో ఓటరు వివరాల్లో ఉన్న తప్పులను నిబంధనల ప్రకారం సరిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు,వివరాల సవరణ,ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఫారం పాండ్ పనులకు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ శంకుస్థాపన..




**కారేపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)**కారేపల్లి మండలంలోని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలో రైతు గలిగా వెంకటేశ్వర్లు వ్యవసాయ క్షేత్రంలో ఫారం పాండ్ (ఇంకుడు గుంత)నిర్మాణ పనులకు గాదెపాడు సర్పంచ్ భూక్యారంజిత్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న ఫారం పాండ్ నిర్మాణ పనులతో కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు,భూగర్భ జలాల పెంపునకు అవకాశం ఏర్పడుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతిరోజూ పనుల్లో పాల్గొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ పేర్కొన్నారు. రైతులు, కూలీలకు ప్రయోజనం చేకూరేలా పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి పంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ కేవలం,ఉపాధి హామీ కూలీలు,రైతు గలిగా వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

**22ఏ భూ సమస్యలపై జనసేన గర్జన..**

**కామారెడ్డి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)**

22 ఏ భూ సమస్యలపై శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రజల ఆస్తి హక్కులను కాపాడాలని ప్రభుత్వం 22 ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేస్తున్నట్లు జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు నక్క మల్లేష్ పేర్కొన్నారు.జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

## వైరా రాజకీయాల్లో సరికొత్త శకం..

నాన్న ఆశయాల వారసురాలిగా జనం గుండెల్లోకి 'బానోత్ మనీషా లక్ష్మీమదన్ లాల్'.!

వైరా గడ్డపై జోరుగా బిఆర్‌ఎస్ ప్రచారం..

ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్న మనీషాలక్ష్మి

"ప్రజలే నా బలం..ప్రజా సేవకే నా జీవితం"



**కారేపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)**వైరా నియోజకవర్గంలో సరికొత్త రాజకీయ ఉత్తేజం కనిపిస్తోంది.ప్రజాదరణ పొందిన మాజీ ఎమ్మెల్యే, దివంగత నాయకులు బాణోత్ మదన్ లాల్ ఆశయాల వారసురాలిగా,వారి కుమార్తె బానోత్ మనీషా లక్ష్మీమదన్ లాల్ వైరా నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీని ముందుండి నడిపిస్తూ ప్రజా క్షేత్రంలో దూసుకుపోతున్నారు."నాన్న ఆశయాల సాధనే నా శ్వాస..వైరా నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారమే నా ధ్యేయం"అంటూ ఆమె నిత్యం ప్రజల మధ్యే ఉంటూ పోరాటం సాగిస్తున్నారు.

**జనంతోనే నా ప్రయాణం..సమస్యలపై నిరంతర సమరం:**

"ప్రజా సేవే మా లక్ష్యం..ప్రజలే మా బలం.."అనే బలమైన నినాదంతో మనీషా వైరా నియోజకవర్గంలోని ప్రతి పల్లెను,ప్రతి గుమ్మలాను పలకరిస్తున్నారు.కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా,ప్రజల కష్టసుఖాలను స్వయంగా అర్థం చేసుకుంటూ..స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అలుపెరగని అడుగులు వేస్తున్నారు.నిరుపేదలు,మహిళలు,యువత ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై నిరంతరం నిలబడుతూ వైరా ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటున్నారు.

**బ్రహ్మరథం పడుతున్న ప్రజలు--మహిళల్లో ప్రత్యేక ఆదరణ..**

మనీషా లక్ష్మీమదన్ లాల్ పర్యటనలకు వైరా నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా మహిళలు,వృద్ధులు ఆమెను తమ సొంత ఆడపడుచులా ఆదరిస్తూ ఘన స్వాగతం పలుకుతున్నారు.నాన్న లాగే నిగర్విగా,ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకురాలిగా ఆమె ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటున్నారు.బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సైతం మనీషా నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలో కదులుతున్నారు. ప్రజల కోసం నిరంతర పోరాటం..ప్రజలతోనే తమ బాట అని నిరూపిస్తూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి పునరంకితమైన బిఆర్‌ఎస్ పార్టీ నాయకురాలు బానోత్ మనీషాలక్ష్మీమదన్ లాల్ రాబోయే రోజుల్లో వైరా రాజకీయాల్లో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి..

గడాల శ్రీనివాసరావు



**లింగంపేట,సెప్టెంబర్03(సూర్యరేఖ)** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఖమ్మం, వరంగల్, నల్లగొండ జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీ హెల్త్ డైరెక్టర్ గడాల శ్రీనివాసరావు సూచించారు.కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు మామిడి సాయిలు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజలకు పార్టీని చేరువయ్యేలా కృషి చేస్తున్నాడని మామిడి సాయిలను అభినందించారు. జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని గాడాల శ్రీనివాసరావు తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని,ప్రతి కార్యకర్త పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు దగ్గర కావాలని అప్పుడే జనసేన పార్టీ బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని మన జనసేన పార్టీతో మార్పు మొదలవుతుందని గడాల శ్రీనివాసరావు తెలిపారు.కామారెడ్డి జిల్లాలో జనసేన పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త కొత్త పాత అనే భేదం లేకుండా పార్టీని బలోపేతం దిశగా ముందుకు తీసుకెళ్లాలని గడాలశ్రీనివాసరావు మామిడి సాయిలుకు సూచించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## 22ఏ భూ సమస్యలపై జనసేన గర్జన..

**కామారెడ్డి,సెప్టెంబర్ 03(సూర్యరేఖ)** 22 ఏ భూ సమస్యలపై శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రజల ఆస్తి హక్కులను కాపాడాలని ప్రభుత్వం 22 ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేస్తున్నట్లు జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు నక్క మల్లేష్ పేర్కొన్నారు.జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి..

చికిత్స పొందుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మృత్యువాత..

**మరిపెడ,సెప్టెంబర్03(సూర్యరేఖ)**గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో స్కూటీపై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మరిపెడ మండలంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం..బురహాన్‌పురం గ్రామ శివారు బొత్తల తండా సబ్‌స్టేషన్ వద్ద బుధవారం ప్రమాదం జరిగింది.మద్దిరాల మండలం చిన్ననిమిల గ్రామానికి చెందిన యాట ముత్తయ్య(50)హమాలీగా పనిచేస్తున్నాడు. స్కూటీపై మరిపెడ వైపు వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది .ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముత్తయ్యను చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి భార్య యాట నిర్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరిపెడ ఎస్ఐ ఎస్‌డి.మైబూబీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు మరిపెడ ఎస్‌హెచ్‌ఓ గంద్రాతి సతీష్ తెలిపారు.

## అర్హులైన ఏ ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా చూడాలి..







**బెల్లంపల్లి,సెప్టెంబర్03(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న 2వ దశ ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల సంఖ్య 52,53,54కు సంబంధించిన నోటీసులు అందుకున్న ఓటర్ల పత్రాల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నమోదు అధికారి,సహాయ ఎన్నికల నమోదు అధికారి,బూత్ స్థాయి అధికారులు ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ఓటర్ల పత్రాలను పరిశీలించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు,బెల్లంపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సుజిత్ కుమార్ మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్,పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన సమన్వయకర్త ఎం.డి. కాజాపాషా మాట్లాడుతూ...ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అర్హులైన ఏ ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని, ఆ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా,వారి ఓటు హక్కును పరిరక్షించే దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713